సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

4th ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 20 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 168/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ఓరి దేవుడో.. ఎన్నడూ లేనంతలా దూసుకెళ్తున్న వెండి..

నలుగురు టీటీడీ ఉద్యోగులపై...

సస్పెన్షన్ వేటు..!

టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు నిజమేనని నిర్ధారణ కారవడంతో టీటీడీ చర్యలు

హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాధ్యతా రహితంగా వ్యవహరించారు

తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులను టీటీడీ బోర్డు సస్పెండ్‌కు చేసింది.

ఆధారాలను పరిశీలించి.. నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేసినట్టు టీటీడీ పేర్కొంది. ఇలాంటి ఆరోపణలతో ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈవో రాజశేఖర్ బాబు సస్పెండ్ అయ్యారు...

..2వ పేజీలో



తెలుగు రాష్ట్రాల ప్రజలకు..

బిగ్ అలర్ట్..!!

ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..

రుతుపవనాలు చురుకుగా మారాయి..

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది..

ద్రోణి, ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతున్నాయి..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయి

రుతుపవనాలు చురుకుగా మారాయి.. దీంతో పాటు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.. వీటితోపాటు.. ద్రోణి, ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతున్నాయి. వీటి ప్రభాంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఈదురు గాలులతోపాటు భారీ నుంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.

రుతుపవనాలు చురుకుగా మారాయి.. దీంతో పాటు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.. వీటితోపాటు.. ద్రోణి, ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతున్నాయి. వీటి ప్రభాంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. నిన్నటి తూర్పు-పశ్చి గాలుల ద్రోణి దాదాపుగా13కీ ఉత్తర అక్షాంశము వెంబడి విస్తరించి ఈరోజు దక్షిణ కర్ణాటక నుండి దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో కొనసాగుతుంది. నిన్నటి దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలలో నున్న ఉపరితల

..2వ పేజీలో

వ్యర్థాల నిర్వహణలో దేశానికే రోల్ మోడల్‌గా...

ఏపీ నిలవాలి..!!

ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించిన చంద్రబాబు... ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారు

- రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని సూచన
- తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలి
- విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలి
- వ్యర్థాల నిర్వహణలో దేశానికి రోల్ మోడల్‌గా ఏపీ నిలిచేలా అధికారులు చర్యలు చేపట్టాలి : ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా.. రేణిగుంట మం డలం తూకివాకం వద్ద ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను చంద్రబాబు పరిశీలించారు. ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను అడిగారు. రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల కు తరలించాలని సూచించారు. తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలని పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో దేశానికి రోల్ మోడల్‌గా ఏపీ నిలిచేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో అపార...

అవకాశాలు..!!

లోకేశ్ పోస్ట్‌పై ఆనంద్ మహీంద్రా

- రాష్ట్రంలో సోలార్ ఎనర్జీ, మైక్రో ఇరిగేషన్, టూరిజం విభాగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై తమ బృందాలు ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు జరుపుతున్నాయి
- ఆంధ్రప్రదేశ్ ప్రయాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉంది
- ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్‌ను సొంతం చేసుకోండి..
- జీవితం మార్చుకోండి" అంటూ తెలుగులో ఆ వీడియోకు క్యాప్షన్ పెట్టారు...
- పెట్టుబడులకు అన్ని అవకాశాలున్న ఏపీలో మహీంద్రా తయారీ కేంద్రాన్ని నెలకొల్పే అంశాన్ని పరిశీలించాలని ఆనంద్ మహీంద్రా వాళ్లని కోరారు...
- 'మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది. మున్ముందు ఏమవుతుందో చూద్దాం'

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవకాశాలు ఉన్నాయని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. రాష్ట్రంలో సోలార్ ఎనర్జీ, మైక్రో ఇరిగేషన్, టూరిజం విభాగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై తమ బృందాలు ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు జరుపుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో శని వారం పోస్ట్ పెట్టారు. మంత్రి నారా లోకేశ్ పెట్టిన పోస్ట్‌కు బదులిస్తూ..ఆంధ్రప్రదేశ్ ప్రయాణంలో భాగస్వామ్యం అ వుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మహీంద్రా నుంచి ఫ్యూరియో ట్రక్ తెలుగు అడ్వర్టైజ్‌మెంట్‌ను తన ఎక్స్ వేదికగా ఆనంద్ మహీంద్రా శుక్రవారం పోస్ట్ చేశారు. "ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్‌ను సొంతం చేసుకోండి.. జీవితం మార్చుకోండి" అంటూ తెలుగులో ఆ వీడియోకు క్యాప్షన్ పెట్టారు. ఆ వీడియోను చూసిన మంత్రి నారా లోకేశ్..

..2వ పేజీలో

ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు..

నేరచరిత్ర ఉన్న నేతలను

ఊడ్చేయాలి

: సీఎం చంద్రబాబు

తిరుపతి : రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటిం

చాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన

..2వ పేజీలో

నలుగురు టీటీడీ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు..!

టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు నిజమేనని నిర్ధారణ కారవడంతో టీటీడీ చర్యలు

హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాద్యతా రహితంగా వ్యవహరించారు

ఆధారాలను పరిశీలించి..నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం

నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేసినట్టు టీటీడీ పేర్కొంది...ఇలాంటి ఆరోపణలతో ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈవో రాజశేఖర్ బాబు సస్పెండ్ అయ్యారు

తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులను టీటీడీ బోర్డు సస్పెండ్ చేసింది. వీరు టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో పాటు, హిందూ ధార్మిక సంస్థలో ఉంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని వీరిపై టీటీడీ చర్యలు తీసుకుంది.

తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులను టీటీడీ బోర్డు సస్పెండ్‌కు చేసింది. వీరు టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు నిజమేనని నిర్ధారణ కారవడంతో టీటీడీ చర్యలు తీసుకుంది. టీటీడీలో క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ఎలిజర్, బర్డ్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న ఎస్.రోసి, గ్రేడ్ -1 ఫార్మాసిస్ట్‌గా పనిచేస్తున్న ఎం.ప్రేమావతి, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో విధులు నిర్వహిస్తున్న జి.అసుంతలను టీటీడీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సదరు నలుగురు ఉద్యోగులు

క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలు, వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిని సస్పెండ్ చేయడం జరిగిందిని టీటీడీ ఒక ప్రకటనలో పేర్కొంది. సదరు ఆరోపణల నేపథ్యంలో టీటీడీలో ఉద్యోగులుగా పనిచేస్తూ టీడీడీ ప్రవర్తనా నియమావళిని పాటించకపోగా.. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాద్యతా రహితంగా వ్యవహరించారని టీటీడీ పేర్కొంది. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించి.. నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ.. నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేసినట్టు టీటీడీ పేర్కొంది. అయితే ఇలాంటి ఆరోపణలతో ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈవో రాజశేఖర్ బాబు సస్పెండ్ అయ్యారు. టీటీడీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పనిచేస్తున్న రాజశేఖర్ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి ఆదివారం చర్చ్‌లో ప్రార్థనకు వెళ్తున్నటు వచ్చిన ఫిర్యాదులు రుజువు కావడంతో టీటీడీ అతని చర్యలు తీసుకుంది.

ఆంధ్రప్రదేశ్‌లో అపార అవకాశాలు.. !

(మొదటిపేజి తరువాయి) ప్రకటన హృదయాన్ని హత్తుకునేలా ఉందంటూ ప్రశంసించారు. మహీంద్రా వాహనాలకు అతిపెద్ద మార్కెట్ అయిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఇది నచ్చుతుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అన్ని అవకాశాలున్న ఏపీలో మహీంద్రా తయారీ కేంద్రాన్ని నెలకొల్పే అంశాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు. దీనికి ఆనంద్ మహీంద్రా ఈ విధంగా బదులిచ్చారు. 'మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది. ముమ్ముందు ఏమవుతుందో చూద్దాం' అంటూ తెలుగులోనే పోస్ట్ పెట్టడం విశేషం.

ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు..

నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి

(మొదటిపేజి తరువాయి) ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుం టూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చం ద్రబాబు గుర్తు చేసుకున్నారు. "అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తాం. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మా రుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పా టు చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతా వరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసు కొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తాం. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయలేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉందేనా..?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

హెల్మెట్ వాడే వాహనదారులకు కలెక్టర్ సైర్‌ప్రైజ్.. రోడ్డుపై వాహనాలు ఆపిమరీ..

రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. పట్టణకేంద్రంలో హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే వాహనదారులను

ఆపి వాళ్లకు సర్‌ప్రైజ్ గిఫ్ట్స్ ఇచ్చారు. రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మన భద్రత కోసం రోడ్డుపై ప్రయాణం చేసేటపుడు హెల్మెట్ ధరించాలని పదే పదే పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు చెబుతూ, అవగాహన కల్పిస్తూ ఉంటారు. వినని వారికి ఫైన్ లు వేస్తారు. అయినా కొందరిలో మార్పు రావడం లేదు. ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట ప్రమాదాలు జరుగుతూ మరణిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం , తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురువుతున్నారు వాహనదారులు. అయితే ఈ ప్రమాదాలపై దృష్టి పెట్టిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రాఫిక్ పోలీసులు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు హెల్మెట్స్ పెట్టుకొని రూల్స్ పాటించే వారికి రోడ్డు సేఫ్టీ సర్ప్రైజ్ గిఫ్ట్ పేరుతో బహుమతులు అందజేశారు.

ఆత్మకూర్‌లో అద్భుత దృశ్యం..

వరద నీటిలో మెరిపోతున్న వీటినెప్పుడైనా చూశారా?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆత్మకూరు పట్టణంలో అద్భుత ఆవిష్కృతమైంది. చిత్తడి వాతావారణ సమయాల్లో విదేశాల్లో ఎక్కువగా కనిపించే ఎల్లో ఫ్రాగ్స్ ఇప్పుడు ఆత్మకూర్‌లో కనువిందు చేస్తున్నాయి. శుక్రవారం కురిసిన వర్షానికి పట్టణంలో నిలిచిన మీటమడుగుల్లోకి వచ్చిన ఈ పుసుపు రంగు కప్పలు చూపరుల దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. వింతైన శబ్దాలు చేస్తూ స్థానికులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఈ అద్భుత దృశ్యాన్ని మీరు చూడాలనుకుంటున్నారా.. అయితే చూద్దాం పదండి.

ఆత్మకూరు పట్టణంలో పసుపు పచ్చ కప్పలు కనువిందు చేశాయి. శుక్రవారం ఉదయం కురిసిన వర్షానికి ఆత్మకూరు పట్టణంలోని కబేల విదిలో ఒక చిన్న కుంటలో 100కు పైగా

పసుపు రంగు కప్పలు బేకబికమంటూ శబ్దం చేస్తూ ఉండడంతో అటువైపు వెళుతున్న పట్టణవాసులు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. సాధారణంగా ఉండే రంగుకు భిన్నంగా పసుపు రంగులో ఉండడాన్ని ఆశ్చర్యంగా పట్టణ వాసులు తిలకించారు. తమ సెల్ ఫోన్ లలో వాటిని చిత్రీకరించారు. అయితే ఈ పసుపు రంగు కప్పల గురించి వివరంగా తెలుసుకుంటే ఇవి సాధారణంగా మిగతా రోజుల్లో కనపడవని కేవలం వర్షాకాలంలో మాత్రమే కనిపిస్తాయని తెలుస్తోంది. సాధారణంగా ఈ పసుపు రంగు కప్పలను భారత బుల్ ఫ్రాగ్స్ అని పిలుస్తారు. భారతదేశం, బంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక , మయన్మార్ వంటి దక్షిణాసియా దేశాలలో విస్తృతంగా కనిపిస్తాయి. రంగు మార్పు సాధారణంగా, (భారత బుల్ ఫ్రాగ్స్) ఆకుపచ్చ లేదా ఆకుపచ్చ-గోధుమ రంగులో ఉంటాయి. అయితే, వర్షాకాలంలో, ముఖ్యంగా సంతానోత్పత్తి కాలంలో (పొడి వాతావరణం నుండి వర్షాకాలం మారినప్పుడు), మగ కప్పలు ఆడ కప్పలను ఆకర్షించడానికి మరియు తమ ప్రాంతాన్ని గుర్తించడానికి ప్రకాశవంతమైన పసుపు రంగులోకి మారుతాయి. ఈ పసుపు రంగు చాలా స్పష్టంగా, ఆకర్షణీయంగా కనపడతాయి. పసుపు రంగు భారత బుల్ ఫ్రాగ్స్ వర్షాకాలం ప్రారంభమైనట్లు మరియు సంతానోత్పత్తి కాలం వచ్చిందని సూచిస్తాయి. ఇవి పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, కీటకాల జనాభాను నియంత్రించడంలో సహాయపడతాయి. భారత బుల్ ఫ్రాగ్స్, ఇవి వర్షాకాలంలో తమ రంగును పసుపుగా మార్చుకుని, తమ సహజ ఆవాసాలలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఇవి భారతదేశంలో కనిపించే అతిపెద్ద కప్పలలో ఒకటి, సుమారు 6.5 అంగుళాల (16.5 సెం.మీ) పొడవు వరకు పెరుగుతాయి. వర్షాకాలంలో ఇవి నీటి గుంటలు, చెరువులు, నదులు, పొలాల వంటి నీటి వనరుల దగ్గర నివసిస్తాయి. ఇవి బురద నీటిలో ఉండటానికి ఇష్టపడతాయి. సంతానోత్పత్తి కాలంలో, మగ కప్పలు పెద్దగా "గర్-ర్-ర్-ర్" అని ధ్వనిస్తాయి, ఇది చాలా దూరం వినిపిస్తుంది. ఈ ధ్వని వాటి గొంతు కింద ఉండే పెద్ద శబ్ద కోశం ద్వారా ఉత్పత్తి అవుతుంది, ఇది కూడా పసుపు రంగులో ఉంటుంది. ఇవి కీటకాలు, చిన్న సరీసృపాలు, ఎలుకలు మరియు కొన్నిసార్లు చిన్న పక్షులను కూడా తింటాయి.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు బిగ్ అలర్ట్..!!

(మొదటిపేజి తరువాయి) ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి.. ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి వైపు వంగి ఈరోజు తక్కువగా గుర్తించబడినది.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు : ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :- శనివారం, ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :- శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలాచోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది



రాయలసీమ :- శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

తెలంగాణలో భారీ వర్షాలు.. రుతుపవన ద్రోణి, తూర్పు పశ్చిమ ద్రోణి, ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు రాగల 3 రోజుల వరకు వాతావరణ హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

ఓరి దేవుడో.. ఎన్నడూ లేనంతలా

దూసుకెళ్తున్న వెండి..

ఇక పసిడికి గడ్డు కాలమేనా?

తరతరాలుగా బంగారం అంటేనే సురక్షితమైన పెట్టుబడి, కష్టకాలంలో ఆదుకునే ఆస్తి అనే భావన మనలో పాతుకుపోయింది. అయితే, సిటీ గ్రూప్ విశ్లేషకుల సంచలన అంచనాలు ఈ నమ్మకాన్ని సవాలు చేస్తున్నాయి. రాబోయే కాలంలో పసిడికి గడ్డు కాలం ఎదురుకానుందని, వెండి మాత్రం సరికొత్త రికార్డులను సృష్టించనుందని వారు పేర్కొంటున్నారు. ఈ అనూహ్య మార్పులు పెట్టుబడిదారుల వ్యూహాలను ఏ విధంగా మార్చనున్నాయి? పసిడిని పక్కన పెట్టి వెండి వైపు చూడాల్సిన సమయం వచ్చిందా?

ఎన్నాళ్ళ నుంచో పెట్టుబడిదారులకు సురక్షిత ఆస్తిగా భావించే బంగారానికి గడ్డు కాలం రాబోతోందా? వెండి, పసిడి కంటే ఎక్కువ రాబడినిస్తుందా? సిటీ గ్రూప్ విశ్లేషకుల

అంచనాల ప్రకారం, 2025లో వెండి ధరలు 13% మేర పెరిగే అవకాశం ఉంది. సరఫరాలో కొరత, పెట్టుబడి డిమాండ్ పెరగడమే దీనికి కారణమని సిటీ బ్యాంక్ నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో బంగారం ధరలు 2026 నాటికి 25% మేర పడిపోయే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఈ మార్పు బంగారం-వెండి నిష్పత్తిలో వస్తున్న మార్పుల వల్ల కూడా మరింత వేగవంతం కానుందని భావిస్తున్నారు. ప్రపంచ వెండి మార్కెట్ విలువ ప్రస్తుతం 30 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ మార్కెట్‌లో డిమాండ్, సరఫరాను అధిగమించడం ఇది వరుసగా ఐదవ సంవత్సరం కానుంది. ఈ ఏడాది వెండి డిమాండ్ 1.20 బిలియన్ ఔన్సులుగా, సరఫరా 1.05 బిలియన్ ఔన్సులుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఔన్స్‌కు 38 డాలర్ల వద్ద ట్రేడవుతున్న వెండి ధరలు, గత నెలలో 3%కి పైగా, గత సంవత్సరంలో 24% పెరిగాయి. సిటీ గ్రూప్ స్వల్పకాలంలో వెండి ధరను 40 డాలర్లకు, దీర్ఘకాలంలో ఆరు నుంచి పన్నెండు నెలల్లో 43 డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది.

కారణాలివే.. మరోవైపు, బంగారంపై సిటీ గ్రూప్ అంచనాలు ఆశాజనకంగా లేవు. ఈ ఏడాది సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు, ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్) ప్రవాహాల కారణంగా 27% పైగా పెరిగినప్పటికీ, 2026 నాటికి బంగారం ధరలు 25% పడిపోతాయని అంచనా. రాబోయే త్రైమాసికంలో బంగారం ధరలు 3,000 డాలర్లకు పైనే స్థిరీకరించినప్పటికీ, 2026 చివరి నాటికి 2,500%-%2,700 డాలర్ల శ్రేణికి తగ్గుతాయని సిటీ గ్రూప్ విశ్లేషకులు మాక్స్ లేటన్ తెలిపారు. వెండి కేవలం ఒక లోహంగా కాకుండా, సోలార్ పవర్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిఫికేషన్ వంటి రంగాలలో పారిశ్రామిక వినియోగం పెరుగుతోంది. ఇది ప్రపంచ డిమాండ్‌లో సగానికి పైగా ఉంది. ఈ "బంగారంతో పోటీపడే వాణిజ్యం కాదు," అని సిటీ విశ్లేషకులు పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల పట్ల పెరుగుతున్న ఆసక్తి వెండి పారిశ్రామిక డిమాండ్‌ను మరింత పెంచనుంది. ఈ పరిణామాలు పెట్టుబడిదారుల వ్యూహాలను, పోర్ట్‌ఫోలియో కేటాయింపులను గణనీయంగా మార్చనున్నాయి. పసిడి, వెండి విలువ, స్థిరత్వం గురించి దీర్ఘకాలంగా ఉన్న అంచనాలను మార్చివేయనున్న ఈ పరిణామాలను విశ్లేషకులు, పెట్టుబడిదారులు నిశితంగా గమనిస్తున్నారు.

అన్నోయ్.. చిక్కింది మరో పులస

- వేలంలో ఎంత పలికిందో తెలుసా..?

ఉభయ గోదావరి జిల్లాలో ఓ పులస చేప దొరికిందంటే ఊరంతా హడావుడే ఉంటుంది. ఎంత పలికింది..? ఎవరు కొన్నారు అని తెగ మాట్లాడుకుంటారు. ఇది యానాం మార్కెట్‌కు వచ్చిన మూడో పులస అని చెబుతున్నారు. "పుస్తెలమ్మైనా పులస కొని తినాల్సిందే" అని నానుడి కూడా ఉన్న విషయం తెలిసిందే.

వర్షాకాలం వచ్చిందంటే గోదావరి జిల్లాల్లో పులసల హంగామా మాములుగా ఉండదు. అరుదుగా దొరికే పులసలను దక్కించుకునేందుకు మాంసం ప్రియులు పోటీ పడతారు. తాజాగా గోదావరిలో పడిన ఓ పులస చేప... యానాం మార్కెట్ వేలం పాటలో రూ.12 వేలకు అమ్ముడైంది. "పుస్తెలమ్మైనా పులస కొని తినాల్సిందే" అనేది గోదావరి వాసుల నానుడి. పులస అంటే పులకింతే... కానీ ఇప్పుడు అది దొరకడం అంత ఈజీ కాదు. జులై నుంచి అక్టోబర్ వరకు సముద్రం నుంచి గోదావరిలోకి తల్లి పులసలు వస్తూ... గుడ్లు పెట్టి తిరిగి వెళ్లే క్రమంలో వేటలో పడతాయి.

గతంలో గోదావరిలో పులసలు దండిగా దొరికేవి.. కానీ ఇప్పుడు వాటి లభ్యత చాలా తగ్గిపోయింది. దీంతో కొందరు పులస ప్రియులు.. ముందుగానే ఆ చేపల కోసం అడ్వాన్స్‌లు ఇచ్చేస్తున్నారు. పులస వస్తే ముందుగా నాకే ఇవ్వండి వారిని కోరుతున్నారు. పలు మండ లాలలోని వ్యాపారులు, నేతలు, బడా వ్యక్తులు ఇలా బుకింగులతో బిజీగా ఉన్నారు. పులసను తమకు కావాల్సినవారికి గిఫ్ట్‌లా పంపిస్తూ పలువురు తమ రేంజ్‌ను చాటుకుంటున్నారు! గత కొన్ని సంవత్సరాలుగా పులసల సంఖ్య తగ్గుతూ వస్తోంది. సముద్ర కాలుష్యం, అధిక వలల వేట వల్ల పులసల ఉత్పత్తిపై ప్రభావం చూపుతోంది. మత్స్యశాఖ అధికారులు దీనిపై జాలర్లలో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టనున్నారు.

నయవంచకుడి ఉచ్చులో చిక్కుకొని యువతి మృతి.. అనాథగా మిగిలిన రెండేళ్ల చిన్నారి!

క్షణికాలపు వ్యామోహంతో తప్పడగులు వేసి ప్రాణాలు కోల్పోతున్నారు కొందరు మహిళలు. వారి నిర్ణయాలతో తమతో పాటు తమకు పుట్టిన బిడ్డలను సైతం అనాథలుగా మార్చి చిన్నారుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారు. విజయనగరం జిల్లాలో ఒక నయ వంచకుడి ఉచ్చులో చిక్కుకొని పచ్చని కాపురాన్ని వీధిన పడేసుకున్న ఓ యువతి.. ఆ తర్వాత ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. విజయనగరం జిల్లాలో మణి అనే యువతి అనుమానస్పద మృతి సంచలనంగా మారింది. నెల్లిమర్ల

మండలం టోంపలపేటకు చెందిన 24 ఏళ్ల మణికి పూసపాటిరేగ మండలం ఎరుకొండకు చెందిన బుసకల సురేష్ అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఒక ఆడపిల్ల కూడా పుట్టింది. సురేష్ పెయింట్ వర్క్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. ఇద్దరు దంపతులు అన్యోన్యంగా ఉంటున్నారు. నిత్యం కష్టపడి పనిచేసే సురేష్ ఉదయం తొమ్మిది గంటలకు వెళ్లి సాయత్రం ఏడు గంటలకు తిరిగి ఇంటికి వస్తాడు. మణికి ఎలాంటి కష్టం తెలియకుండా జాగ్రత్తగా చూస్తున్నాడు భర్త సురేష్. అయితే వీరి పచ్చని కాపురంలోకి చిచ్చుపెట్టేందుకు అదే గ్రామానికి చెందిన బూర సాయికుమార్ అనే యువకుడు ఎంటర్ అయ్యాడు. ఒకే గ్రామం కావడంతో సాయికుమార్‌తో మణికి పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో జూన్ 25వ తేదీన సాయికుమార్ సురేష్ ఇంటి గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో మణితో కలిసి సరదాగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సురేష్ తల్లి రావడంతో వారిద్దరు కలిసి ఉండటం చూసి షాక్ అయ్యింది. సురేష్ పని నుంచి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని అతనికి చెప్పింది.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. నర్సమ్మ

కర్నూలు జులై 19సూర్య న్యూస్ : సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని ఆరోగ్యానికి హానికరం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ విలువనిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ...స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ప్రత్యేకంగా ప్లాస్టిక్ పొల్యూషన్ ని అంతం చేద్దాం అంటూ ప్రకటించిన అంశం పై కర్నూల్ నగరంలోని మెడికల్ కాలేజీ యందు వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

మొదట ప్లాస్టిక్ వాడవద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాల గురించి వైద్య విద్యార్థులకు సమావేశం నిర్వహించి అవగాహన కలిగించారు. వినూత్నంగా మట్టితో తయారు చేసిన టీ కప్పులతో అధ్యాపకులు, విద్యార్థులు టీ త్రాగడం జరిగింది. నో ప్లాస్టిక్ అంటూ విద్యార్థులు క్యారీ బ్యాగ్ ని వినూత్నంగా అలంకరించి ప్రదర్శించడం జరిగింది. ప్లాస్టిక్ నో యూస్ అంటూ విద్యార్థులు వినూత్నంగా వేసిన పోస్టర్ల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కాలేజ్ ఆవరణంలో ప్లాస్టిక్ ని కలెక్ట్ చేసి రీసైక్లింగ్ పంపించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ లు, విద్యార్థులు కాలేజ్ ఆవరణలో విరివిగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ సిందియా శుభప్రద ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, ప్రొఫెసర్లు డా. మంజుల భాయ్,నాగ జ్యోతి, వివిధ విభాగాల అసోసియేట్, అసిస్టెంట్, పీజీ, యూజి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

స్వచ్ఛ కార్మికులను సత్కరించిన ఎమ్మెల్యే

నూరేళ్లు బతికేలా పెదబొండపల్లి గ్రామ ప్రజలు పరిశుభ్రతతో సాగాలి

పార్వతీపురం జూలై 19 సూర్య న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామంలో శనివారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి గ్రామస్తులతో మాట్లాడి స్వచ్ఛభారత్ ఆవశ్యకతను వివరించారు. తడి చెత్త పొడి చెత్తను విభజించి బండికి అప్పగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు, ఆరోగ్యాలను కాపాడుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. స్వచ్ఛ కార్మికులను సత్కరించిన ఎమ్మెల్యే వారు ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు. అలాగే స్థానికులతో కలిసి పరిసరాలను పరిశుభ్రపరిచారు. అనంతరం మాట్లాడుతూ పెదబొండపల్లి ప్రజలు నిండు నూరేళ్లు బ్రతికేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకుని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో పెద బొండపల్లి గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందని,పరిశుభ్రతలోను ఆ ఒరవడిని కొనసాగించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలు విరివిగా అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను సుందరంగా తీర్చుకుందామని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ దినేష్ గుప్తా, డిఆర్డిఓ, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో...

స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్రా కార్యక్రమం

గోరంట్ల జులై 19 సూర్య న్యూస్ : పట్టణ కేంద్రంలో గల శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలలో సంయుక్తంగా ప్రతినెల మూడవ శనివారం తప్పక చేయబడే కార్యక్రమం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాన్ని శనివారం కళాశాలలలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్ మరియు బాలమోహన్ పర్యవేక్షనలో ఘనంగా నిర్వహించడం జరిగినది. వక్తలు ప్రసంగిస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేదం , పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ తడిచెత్త , పొడిచెత్త వేరుచేసి గ్రామ పంచాయతీ వారు తయారుచేసే కృత్రిమ ఎరువు తయారీ కేంద్రానికి తరలించాలని తెలియచేశారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ప్రతిఒక్కరు ఆరోగ్యం గా ఉంటారని తెలియచేశారు. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు లక్ష్మీ , సుహాసిని, అరిఫా , గోవిందు విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్లు పాల్గొనారు.

సంక్షేమ పాలనకు సుపరిపాలనతో....

తొలి అడుగుతో ఆరంభం

- తెదేపా సీనియర్ నాయకుడు రాజశేఖర్

దేవనకొండ జూలై 19 సూర్య న్యూస్: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పాలనకు సుపరిపాలనతో తొలి అడుగు తో ఆరంభం చేస్తున్నట్లు తెదేపా సీనియర్ నాయకుడు రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ, జిల్లాలోని ఆలూరు నియోజకవర్గంలోని త్రిసభ్య కమిటీ సభ్యులు ఎంపీ నాగరాజు, నియోజకవర్గ పరిశీలకులు మరియు ఆర్టీసీ రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్థానికంగా 10వ వార్డులో వారు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారానికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలును ప్రజలకు వివరించారు. అలాగే ఏడాది కాలంలో తెదేపా ప్రభుత్వం పెంచిన పింఛన్లను ఒకటవ తేదీనే లబ్ధిదారులకు అందించి, తల్లికి వందనం పథకంతో ఇంట్లోనే ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూర్చేలా, ఉచిత గ్యాస్ పథకాన్ని అమలుపరిచిందని అన్నారు. అలాగే ప్రభుత్వం అందించిన పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రాబోయే కాలంలో మహిళల కోసం ఉచిత బస్సు సర్వీసు తో పాటు యువతకు ఉద్యోగ కల్పన కోసం డిఎస్సీ నిర్వహించిందని,త్వరలో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు చర్యలు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టి అమరావతి రాజధాని ఏర్పాటుకు ప్రత్యేకంగా అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త మాలబండ్లయ్య, తెదేపా టౌన్ ప్రెసిడెంట్ పి.మస్తాన్, వైస్ ప్రెసిడెంట్ కుక్కల తిమ్మయ్య, నాయకులు రాముడు, చెన్నప్ప, వార్డు మెంబరు రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడే పద్య నాటక ఏక పాత్ర...

అభినయ పోటీలు

హిందూపురం జూలై 19సూర్య న్యూస్: స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల కేంద్రం ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ నందు ఈ నెల 20 వ తేది ఆదివారం తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్టు (కళాభిషేకం) ఆధ్వర్యంలో ఆంధ్ర,తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల కళాకారులచే ఏక పాత్ర అభినయ పోటీలను నిర్వహిస్తున్నట్టు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.అంజనప్ప , డైరెక్టర్ పెద్దరికం సాయి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి ఆధునిక సమాజంలో తెలుగు సాంప్రదాయ కళారూపాలు నానాటికి కనుమరుగవుతున్న నేపథ్యంలో తేనె తెలుగు కల్చరల్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా మారు మూల ప్రాంతాలలో అనామకంగా ఉన్న మట్టిలో మాణిక్యాలాంటి కళాకారులను గుర్తించి గౌరవిస్తూ. వారి ప్రతిభను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కళాకారులచే ఈ నెల 20 వ తేది ఆదివారం ఎంతో చారిత్రాత్మక స్థలం అయిన లేపాక్షి లో పద్యనాటక ఏకపాత్ర అభినయ పోటీలను నిర్వహిస్తున్నామని ఒక ప్రకటన లో వారు తెలిపారు.

ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు రామచందర్‌ని

కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం జూలై 19 సూర్య న్యూస్ : ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ను,ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖ పర్యటనకు వచ్చిన రామ్ చందర్ ను శుక్రవారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ జాతీయ కమిషన్ దళితులు,గిరిజనుల సంక్షేమం, హక్కులు కాపాడటం కోసం చేస్తున్న కార్యకలాపాలపై వారు చర్చించారు.



బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ

విస్తృతస్థాయి సమావేశం

హిందూపురం జూలై 18సూర్య న్యూస్: మండలానికి సంబంధించి నాయకుల సమక్షంలో నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జ్ దీపికమ్మ ఆధ్వర్యంలో చంద్రబాబు అంటేనే మోసం, రీకాలింగ్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు, అనంతరం కూడా క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబును మించిన ఘనుడు ఎవరు లేరని, ఎన్నికలలో సూపర్ -6 పథకాలు అబద్ధపు హామీలు చెప్పి అధికారం లోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నా రని, ఇవన్నీ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందని, రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతోందని మహిళలకు రక్షణ కరువైందని శాంతి భద్రతలను పూర్తిగా విస్మరించారని వ్యవస్థను అడ్డుపెట్టుకొని వైసిపి నాయకులను, కార్యకర్తల్ని వేధించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ సంతేబిదనూరు రాము, జడ్పిటిసి నాగభూషణం, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, రామాంజి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మనేసముద్రం దిలీప్, తిప్పేరుద్రయ్య, గిరీష్ కుమార్, సర్పంచులు భాగ్యమ్మ, సందేబిదనూరు లలితమ్మ, బెవనహల్లి ఆనంద్, బీరేపల్లి శ్రీనివాస రెడ్డి, దేవరాజు, కొటిపి ఆదేప్ప, అశ్వర్థ రెడ్డి, నంజప్ప.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవితా రెడ్డి, ఎంపిటిసిలు ధనుంజయ రెడ్డి, యాకాశప్ప, జగన్నాథ్ రెడ్డి, కృష్ణవేణి, గుడ్డంపల్లి కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోహన్, మాజీ ఎంపిటిసి మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు చాంద్ భాష, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదవి లేకపోయినా..ప్రచారం ఎందుకు..!

తెదేపా జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శిగా శాంతి కుమార్ ఎన్నిక అనేది అవాస్తవం: మండల తెదేపా సీనియర్ నాయకులు

దేవనకొండ జులై 19 సూర్య న్యూస్: మండల కేంద్రానికి చెందిన కాకర్ల శాంతి కుమార్ శనివారం రోజు టిడిపి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శిగా ఎన్నిక అవ్వడం అని పలు పత్రికల్లో రావడం జరిగింది కానీ అది పూర్తిగా అవాస్తవమని మండల తెదేపా సీనియర్ నాయకులు అన్నారు. వివరాల్లోకెళ్తే కాకర్ల శాంతి కుమార్ ఎన్నిక అధికారికంగా జిల్లా తెదేపా కార్యాలయం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదని ఇలా సొంతంగా చెప్పుకోవడం చాలా విడ్డూరమని మండల తెదేపా నాయకులు పేర్కొన్నారు. అలాగే సోపుటపు రాజకీయాలు చేస్తూ ఈ మధ్యకాలంలోనే టిడిపి పార్టీ లో చేరి సీనియర్ నేతలను గౌరవించకుండా కేవలం ఒక వర్గంలో ఉంటూ గ్రామంలో వర్గ విభేదాలకు ప్రధానంగా బీజం పోస్తున్నాడని వారు అన్నారు. ఇలాగే చేస్తే గ్రామాల్లో అలజడులు సృష్టించే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా పెద్దలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామాల్లో ఉన్న సీనియర్ నేతలు పేర్కొన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డికి తెదేపా సీనియర్ నాయకులు వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ మే నెలలోనే అన్ని జిల్లా కమిటీలు అన్ని రద్దు చేశామని కొత్తగా ఏ కమిటీని ఏర్పాటు చేయలేదని వారు తెలిపారు. ఇదే విషయమై కాకర్ల శాంతి కుమార్ ని అడుగగా...తనకు సంవత్సరం కిందట జిల్లా తెదేపా కార్యనిర్వాహణా కార్యదర్శిగా ఎన్నుకున్నారనీ, ఆ కమిటీ రద్దయినట్ల తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి మండల సమస్యలపై వినతిని సమర్పించానన్నారు.

తెలుగు దేశం

సూర్య

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్యాద పూర్వకంగా

కలసిన సునీల్ యాదవ్

పులివెందుల టౌన్ జూలై 19 సూర్య న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సునీల్ యాదవ్ మాజీ ఎంపీ అయినటువంటి తెలంగాణ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి తెలుగు రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న కుట్రల పై చర్చించారు. ముఖ్యంగా తనపై జరుగుతున్న కుట్రలను ప్రత్యేకంగా సునీల్ యాదవ్ అంజన్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ధైర్యంగా ఉండాలని అటువంటి వారంతా త్వరలో తగిన మూల్యం తప్పక అనుభవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతం - పకృతికి శాపం

చౌడేపల్లి జూలై 19 సూర్య న్యూస్ : మండలంలో ని చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలొ ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అనే థిమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా అందమైన, ఆహ్లాద కరమైన, ఆరోగ్యకరమైన భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు "ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించి, పకృతికి శాప విముక్తి ప్రసాదించాలని" సింగల్ యూజుడ్ ప్లాస్టిక్ అంటే ఏంటి? దాని వల్ల వచ్చే భయంకరమైన నష్టాలు? నివారణ మరియు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు రేణుక అవగాహన కల్పించారు. తదుపరి పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ, రూబిరాణి వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశం

గుంతకల్లు జూలై 19 సూర్య న్యూస్ : భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మరియు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహించిన వారణాసిలోని రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశానికి గుంతకల్లు పట్టణం లోని ఆ నలుగురు సేవా సమితి సభ్యులు హాజరు కావడం జరిగినది. ఈ చొరవలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందని ఆ నలుగురు సేవా సమితి సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సృష్టించడం మరియు యువతకు సాధికారత కల్పించడంపై అర్థవంతమైన చర్చలు మరియు ఆలోచనలకు ఈ సమావేశం ఒక వేదికను అందించిందని తెలిపారు. ఈ సమావేశంలో యువజన క్రీడల మంత్రిత్వ శాఖమంత్రివర్యులు డాక్టర్ మనసుక్ మాండవీయ,భారత సామాజిక న్యాయం మరియు సాధికార మంత్రివర్యులు వీరేంద్ర కుమార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, ఆ నలుగురు సేవాసమితి సభ్యులు ఫౌండర్ వి.మంజుల వెంకటేష్ , చక్రపాణి, మొండ్ల కేశవ, రవీంద్ర , పురుషోత్తం పాల్గొన్నారు.

గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్

కొట్టం మాలిక్ బాషా

పామిడి జులై 19 సూర్య న్యూస్: కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తున్నటువంటి పామిడి పట్టణానికి చెందిన కొట్టం మాలిక్ ని గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎంపిక చేశారు. అందులో భాగంగానే శనివారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మరియు పామిడి,గుత్తి ఇన్చార్జి ఈశ్వర్ కి ఎమ్మెల్యే స్వగృహమునందు సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుంది ఎవరు ఎన్ని చెప్పినా కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తానన్నారు ఎందుకంటే ఈ మధ్యకాలంలో కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తున్న రవేవీ పట్టించుకోకండి ఎప్పటికైనా పార్టీ కోసం పని చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, జింకల సంజీవ,బొమ్మ మోహన్,అప్పన్న గారి కుమార్, కరూరు శివ శంకర్,హమాలీ గోపాల్, కాయల మహేష్, మహమ్మద్ రఫీ, హుస్సేన్ పీరా,వెంకటేష్, రంజిత్, రమేష్,హరి, రాజ కుళ్లాయప్ప, దశరద, తిమ్మప్ప, వడ్డే జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం కండి - ప్రజావసరాలను గుర్తించండి

అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలి...ఏడాది కాలంలో కూటమి సాధించిన విజయాలు ప్రజలకు వివరించండి

పేదల సొంతింటి కల సాకారం చేస్తాను.. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారు...టిడిపి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వస్తున్న వారిని స్వాగతిద్దాం

ఎవరూ నిరాశపడొద్దు పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది...ఇంటింటికి తెలుగుదేశం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విడవలూరు జూలై 19 సూర్య న్యూస్: కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమనీ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

ఆమె శనివారం విడవలూరు మండలంలోని చౌకచెర్ల దంపూరు పంచాయతీ లోనీ ఎస్టీ కాలనీలో పర్యటించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె స్థానిక టిడిపి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో నేరుగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా అక్రమంగా తవ్విన గ్రావెల్ భారీ వాహనాలలో తరలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ధ్వంసం చేశారన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. విడవలూరు మండలం దంపూరు, చౌకచర్ల గ్రామాలలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల ను ఆమె ప్రజలకు వివరించారు. గ్రామీణ సమస్యలపై స్థానిక నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆమె నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, మురళి, ఓగు నాగేశ్వరరావు,విజయ రాఘవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతం - పకృతికి శాపం

చింతలపూడి జూలై 19 సూర్య న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో కళాశాలలొ ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అనే థిమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ భూతాన్ని అంత మొందించి, పకృతికి శాప విముక్తి ప్రసాదించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సమన్వయకర్త డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు సింగల్ యూజెడ్ ప్లాస్టిక్ అంటే ఏంటి? దాని వల్ల వచ్చే భయంకరమైన నష్టాలు? నివారణ మరియు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి వివిధ విభాగాల ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యన్ .జె.కే నరేంద్ర కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ జైలు ను సందర్శించిన...

సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు

చింతలపూడి జూలై 19 సూర్య న్యూస్ : చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ మధు బాబు జైలు కరాగరాన్ని పర్యవేక్షించి నిందితుల కేసు వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు ఆరోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపా యాలు తదితర విషయాలు ముద్దాయిలకు అడిగి తెలుసు కున్నారు ఉచిత న్యాయ సలహాలు జైలు ముద్దాయిలకు అందించిన సహాయంపై ఆరా తీశారు. అందరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా అన్నారు వంటశాల స్టోర్ రూమ్ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార పర్యవేక్షణ అధికారి కృపానందం, జైలు సిబ్బంది ప్యానల్ లాయర్స్ జి. విజయ రావు, పి ఎల్ వి బి నాగార్జునసాగర్ పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

శ్రీశైలం(దేవస్థానం) జులై 19 సూర్య న్యూస్ : ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి అయిన శ్రీశైలం క్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దంపతులు శ్రీ స్వామి అమ్మవార్లను శనివారం దర్శించుకున్నారు. ముందుగా హైకోర్టు న్యాయమూర్తి వై. లక్ష్మణరావు దంపతులు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో శ్రీనివాసరావు, పిఆర్ఓ శ్రీనివాసరావు, అర్చక స్వాములు స్వాగతం పలికారు. దర్శన అనంతరం అమ్మవారి ఆశీర్వచనం మండలంలో ఆశీర్వచనాలు పలుకగా శేష వస్త్రం,ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన

సబ్-కలెక్టర్ అమిత్ నారాయణ

మిర్యాలగూడ జులై 19 సూర్య న్యూస్: మిర్యాలగూడ పట్టణ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అకస్మికంగా సందర్శించి పరీక్షలించాడు. కార్యాలయము నందు గల రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేయుట కొరకు సంబంధిత శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సిబ్బందిని సూచించడం జరిగింది.

ఘనంగా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

హిందూపురం జూలై 19సూర్య న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలోని నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నందు స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా నిర్వహించిన ర్యాలి లో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున. అనంతరం ర్యాలీ నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నుండి, గాంధీ సర్కిల్ మీదగా మెయిన్ బజార్ వరకు వెళ్లి మానవ హారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బిందులు లాంటివి వాడకం వలన ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని, అందుకు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ బ్యాగులు, స్టీలు, రాగి, మట్టి కుండలు లాంటివి వాడడం వలన ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని, ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, ప్రజలందరు మన హిందూపురాన్ని, స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, వెంకటేష్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, టీఎంసీ గంగులయ్య, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది సీ.ఓ లు మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సబ్సిడీ పొందిన చేనేతలకు
అవగాహన సదస్సు

హిందూపురం జూలై19సూర్య న్యూస్: శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సహకారంతో సప్సిడి పొందిన చేనేత కార్మికుల కు అవగాహన సదస్సు శనివారం తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రం లొ నిర్వహించడం జరిగింది.

హిందూపురంలోని చేనేత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వంచే స్మాల్ హ్యాండ్లూమ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా 292 మంది గుర్తింపు పొందిన చేనేత కార్మికుల కోసం ఒక కోటి 51 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లబ్ధి పొందిన చేనేత కార్మికులకు తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రం వద్ద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని చేనేత కార్మికులకు అండగా ఉండాలని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారి కృషితో ఒక కోటి 51లక్షలు కేంద్ర ప్రభుత్వం తో మంజూరు చేయించించరన్నారు. తొలివిడతగా 143 మంది లబ్ధి పొందే చేనేత కార్మికులకు 59 లక్షల విడుదల చేస్తూ చేనేత అభివృద్ధి సంస్థ చే ఉత్తర్వులు వెలువడ్డాయని. దీని ద్వారా చేనేతలు తమ వృత్తిలో నైపుణ్యం సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ ప్రాజెక్టు కింద చేనేత కార్మికులు కేటాయించిన చేనేత పరికరాలు ఎలక్ట్రానిక్ జాకార్డులు మరియు వర్క్ షెడ్ ల కోసం దరఖాస్తు చేసుకోక వారిని గుర్తించి 43 మందిని ఎంపిక చేశారన్నారు. 90% కేంద్ర ప్రభుత్వం కేవలం 10 శాతం లబ్ధి పొందే కార్మికుల ద్వారాసబ్సిడీపరికరాలుపొందుతున్నారన్నారు. చేనేత కార్మికులు ఈ అవకాశమే చక్కగా సద్వినియోగం చేసుకొని ప్రగతివైపు పయనించాలన్నారు ఇంకా రెండు మూడు విడుదల్లో మిగతా వారిని కూడా అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి జిల్లా చేనేత మరియు జౌలి శాఖ అధికారి రామకృష్ణ నవీన్ స్కిల్ డెవలప్మెంట్ హరికృష్ణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గొల్లవాని వలస పాఠశాలను సందర్శించిన
ఎంఈఓ 1 సామల

పార్వతీపురం మన్యం జూలై 19 సూర్య న్యూస్ : మండలంలోని గొల్లవానివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గరుగుబిల్లి మండల విద్యాశాఖ అధికారి 1 సామల

సింహాచలం శనివారం సందర్శించారు. మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యా అభ్యసన స్థాయిలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మూడో తరగతి విద్యార్థులు ఆంగ్ల పాఠ్యాంశాన్ని ధారాళంగా చదవడం పట్ల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శుక్రవారం పరిశీలించిన కేఆర్ ఎన్ వలస పాఠశాల విద్యార్థుల భాష నైపుణ్యాలు కూడా చాలా చక్కగా ఉన్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం పాఠశాలల్లో అకడమిక్ విషయాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

శ్రీశైలం పోలీస్ స్టేషన్లో...
స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర

శ్రీశైలం(దేవస్థానం) జులై 19 సూర్య న్యూస్ : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రతినెల మూడవ శనివారం లో భాగంగా స్టేషన్

లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిఐ ప్రసాదరావు తెలిపారు. అందులో భాగంగా పచ్చదనం మరియు పరిశుభ్రతను కాపాడడానికి స్టేషన్ ఆవరణములో చెట్లను నాటడం, పరిసరాలు పరిశుభ్రంపరచడం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, నాను నాయక్, అమర్నాథ్ రెడ్డి,, వెంకట్ నారాయణ, నాగవేణి, లాలాష,ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలిద్దాం

క్రిష్ణగిరి జులై 19 సూర్య న్యూస్: మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో స్వర్ణాంధ్ర.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో మోహన్ కుమార్ ఎమ్మార్వో నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో

నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు దేశ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా అందమైన ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించి ప్రకృతికి శాప విముక్తి ప్రసాదించాలని ఎంపిడిఓ మోహన్ కుమార్ తెలియజేశారు ఎమ్మార్వో నాగేంద్రబాబు మాట్లాడుతూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ అంటే ఏమిటి దాని వల్ల వచ్చే భయంకరమైన నష్టాలు నివారణ మరియు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రయోగాత్మకంగా హోటల్స్, కిరాణం స్టోర్, గ్రామ ప్రజలకు. అవగాహన కల్పించారు తదుపరి వివిధ విభాగాల ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో రామస్వామి. సెక్రటరీ లచ్చప్ప, సచివాల సిబ్బంది ఆశ వర్కర్లు,బుక్కీపర్లు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత

కొండపల్లిలో ఎంపీ చిన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఘనస్వాగతం

ఎన్టీఆర్ బ్యూరో జులై 19 సూర్య న్యూస్ : జిల్లా పరిధిలోని ఎంతో చారిత్రక ప్రాధాన్యం కలిగిన కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తూ అన్ని విధాలుగా కొండపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దు తామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులతో సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ని సత్కరించారు. కొండపల్లిలో నాల్గవ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అమృత్ 2.0 పథకంలో రూ.57.12 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కొండపల్లి, ఇబ్రహీం పట్నంలో ఇంటింటికీ కుళాయి ఇవ్వాలనే నాలుగున్నర దశాబ్దాల కల ఈ పథకం ద్వారా త్వరలో సాకారం కాబోతుందన్నారు. కొండపల్లిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వర్షాలు పడుతున్న

నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీసీ రోడ్లను నిర్మాణంతో మౌలిక వసతులు మెరుగు పర్చుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రథమ సమావేశంలో రూ.5 92 కోట్ల పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించడం శుభపరిణామన్నారు. కౌన్సిల్ పాలకవర్గం అంతా నిత్యం ప్రజల్లో మమేకమై వారి సమస్యలకు సత్వరం పరిష్కారం లభించే విధంగా సేవలందించాలన్నారు. విజయవంతంగా సుపరిపాలనలో తొలిఅడుగు సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం కూడా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనకు, ఎన్డీఏ కూటమి పాలనకు ఉన్న తేడాను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి మన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులతో దార్శనికులు సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీ సమగ్రాభివృద్ధికి శ్రమిస్తున్నారని అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనస్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, అభిమానులు వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలను ఇచ్చి ఘనంగా స్వాగతించారు. కొండపల్లి మున్సిపాలిటీ ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం
ప్రతి ఒక్కరి బాధ్యత

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం చేపట్టిన డిఎస్పీ

ఎమ్మిగనూరు టౌన్ జులై 19 సూర్య న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుంది. మన చుట్టూ ఉన్న పరిసరాలను

పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని , పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ , పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు.

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి
కట్టుబడి ఉంది

- తెదేపా నేత కప్పట్రాళ్ల మల్లికార్జున

దేవనకొండ జులై 19 సూర్య న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం

పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, క్లస్టర్ ఇన్చార్జిలు, బండి గింజల రంగన్న, వెంకట స్వామి గౌడ్ లు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు మరియు ప్రభుత్వం అమలు చేయబోయే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నియోజకవర్గానికి అన్నా క్యాంటీన్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు గురించి ప్రజలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న వెంకప్ప, పరమాల నాగేష్, చిన్న రాముడు, కోలంట్ల తిమ్మప్ప, చిన్న వెంకట్రాముడు, చింతా మధుసూదన్, శ్రీరాములు, భాస్కర్, ఐ టిడిపి రామాంజనేయులు, మురళి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వద్దు క్లాత్ బ్యాగ్ ముద్దు

ప్లాస్టిక్ వాడితె ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

పామిడి జులై 19 సూర్య న్యూస్ : పట్టణంలో పంచాయతీ కార్యాలయము నందు శనివారం గ్రామసభ డిప్యూటీ ఎంపీడీవో అశ్వత్థమ నాయుడు ఎంపీడీవో తేజుష్నా ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పామిడి పట్టణంలో ఎక్కడైనా ప్లాస్టిక్ వాడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు ఎందుకంటే ప్లాస్టిక్ వాడటం వలన ప్రజలకు మూగజీవాలకు ప్రాణహాని ఉంది ముందుగా మన సిబ్బంది ఎక్కడ కూడా ప్లాస్టిక్ కవర్లు వాడకూడదు అందుకోసమే పంచాయతీ సిబ్బందికి ఆశా వర్కర్ల అందరూ మారుతారు క్లాత్ బ్యాగులు పంచారు. పంచాయతీ కార్యాలయంలో కూడా చెట్లు నాటె కార్యక్రమం చేపట్టారు అనంతరం ర్యాలీ నిర్వహించి

ప్రజలకు ప్లాస్టిక్ వాడటం చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తూ ప్రతి ఒక్క దుకాణాల వారు ప్లాస్టిక్ వాడకుండా క్లాత్ సంచులు వాడేతట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఆదినారాయణమ్మ, పిడిఓ వరలక్ష్మి, బిల్ కలెక్టర్ శ్రీనివాసులు,కాజా, జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, లక్ష్మీదేవి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా
సప్తవ్రతం పూజలు

సింహాద్రిపురం జూలై 19సూర్య న్యూస్: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సప్త శనివారం వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు హరి ప్రసాద్ శర్మ,

వివిధ రకాల పూజ కార్యక్రమాలు, నిర్వహించారు. అనంతరం స్వామి, వారి తీర్థ ప్రసాదాలను, వ్రత దీక్షలో పాల్గొన్న భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా మహా సభలు జయప్రదం చేయండి - సిపిఐ

సీపీఐ 24వ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

దేవనకొండ జులై19సూర్య న్యూస్: జిల్లాలో 24వ మహాసభలు ఆగస్టు 9, 10, 11 తేదీల్లో కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భంగా ఈ మహాసభలకు వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతుందని అన్నారు. ఈ జిల్లా నిత్యం సమస్యలతో విలయతాండవం చేస్తుందని, ఉపాధి దొరకక నిత్యం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎన్నికై వివిధ ఉన్నతమైన హోదాల్లో పనిచేసినప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి లేక విద్యావ్యవస్థ నిర్వీర్యమై వెనుకబాటుతనానికి గురైందని అన్నారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపు మాపాలని, ఎన్నో సంవత్సరాల పాటు

పేద ప్రజలు ఆదరిస్తున్నారని పీడిత, తాడిత, హరిజన, గిరిజన వర్గాల ప్రజల పక్షాన నిలిచి వేలాది ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కే మద్దిలేటి శెట్టి ఉందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా రైతులకు సాగు, తాగునీరుకై సిపిఐ ఉద్యమిస్తుందని అన్నారు. ఇలాంటి తరుణంలో జరుగుతున్న కర్నూలు జిల్లా సిపిఐ మహాసభలలో జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నిత్యం వెనుకబాటు తనానికి గురవుతున్న ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యా, వైద్యం,ఉపాధి, రైతాంగ, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈ మహాసభల వేదికగా తీర్మానం చేసి భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి. కృష్ణ, సిపిఐ మండల నాయకులు వీరంజి, ప్రసాద్, నాగన్న, అనుమప్ప, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కే. భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు వీరస్వామి, సుబ్బయ్య శెట్టి, అబ్బాస్, మహబూబ్బాషా, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రను నిర్మిద్దాం

రాయదుర్గం జూలై 19 సూర్య న్యూస్: స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జులై మాసం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్రలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం. నినాదం ఆధారంగా అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా కే లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని, పర్యావరణ కాలుష్యానికి ప్లాస్టిక్ వినియోగం కారణమవుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్లాస్టిక్ వినియోగం వల్ల చాలా అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, తమ చుట్టూ ఉండే పరిసరాలను ఎవరో వచ్చి పరిశుభ్రం చేస్తారనే విషయాన్ని ప్రక్కన పెట్టి, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణం లో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు కళాశాల నుండి బయలుదేరి వైయస్సార్ సర్కిల్ దాకా ర్యాలీ నిర్వహించారు. ఇందులో.ప్లాస్టిక్ అంతం– మన పంతం.ప్లాస్టిక్ వాడకం మానుకో –పర్యావరణాన్ని కాపాడుకో.తరిమేద్దాం.. తరిమేద్దాం. ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం.అంటూ నినాదాలు ఇచ్చారు. వైయస్సార్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ ని అంతం చేయడానికి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా" శ్రీనివాసులు, నోడల్ ఆఫీసర్ డి.నారాయణ అధ్యాపకులు సునీల్ కన్నా బాబు,దేవదాస్, జి.సి.వి ప్రసాద్, విజయ్ కుమార్,పాలరాజ్, అమీర్ హుస్సేన్ ,దొడ్డ నాగప్ప కోదండరాములు,ప్రశాంత్,వినోద్,పాండు,మల్లికార్జున,చంద్రశేఖర్,సిద్ధప్ప,రఘు,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు కొరత లేకుండా యూరియాను

పంపిణీ చేయాలి

- ఏఓ.ఆనంద్ లోకదళ్

హొళగుంద జూలై 19 సూర్య న్యూస్: మండలంలోని ఫర్టిలైజర్ వ్యాపారస్తులు డీలర్లు రైతులకు సరిపడా యూరియాను తెప్పించుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఏవో ఆనంద్ లోకదళ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన స్థానిక డీలర్లు ఫర్టిలైజర్ వ్యాపారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, రైతుకు కచ్చితంగా సరుకులకు సరిపడా బిల్లులు చెల్లించాలన్నారు. ప్రతి షాపులో ధరల పట్టిక పట్టికలు మరియు రికార్డులను ప్రతిరోజు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలన్నారు.నకిలీ విత్తనాలు, పురుగుమందులు మరియు బయో మందులు అమ్మరాదని, ఆమె నచ్చావ్ అట్టి వారిపై క్రిమినల్ కేసులు వన ఇస్తామని హెచ్చరించారు. ప్రతి డీలరు తమ సేల్స్ రిపోర్ట్స్ ను ప్రతి నెల 5వ తేదీన తప్పనిసరిగా ఏవో కు పంపి, లెక్కలు సరిచూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, ఎంపి ఈ ఓ లు, వివిధ షాపుల డీలర్లు ఫర్టిలైజర్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న

ముప్పిడి వెంకటేశ్వర రావు

కొవ్వూరు జూలై 19 సూర్య న్యూస్ : మండలంలోని కొవ్వూరు టౌన్ లోని 18వ వార్డులో శనివారం నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు ఈ సందర్భం గా స్థానిక కూటమి నాయకులతో 18 వార్డ్ లోనే ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు అనంతరం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరలోనే కొవ్వూరు పట్టణంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమల గురించి కూడా వివరించారు మరియు కొవ్వూరు మండలంలో ఉన్న చిడిపి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు లోని డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి , కంఠమని రామకృష్ణారావు , చిడిపి టిడిపి నాయకులు మంకిన బ్రదర్స్, పార్థసారధి, సచివాలయం అధికారులు, సిబ్బంది , కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

50 బంగారు కుటుంబాలు ఎంపిక

రుద్రవరం జులై 19 సూర్య న్యూస్: మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో 50 బంగారు కుటుంబాలను ఎంపిక చేయడం జరిగిందని తహసిల్దారు మల్లికార్జునరావు అన్నారు. శనివారం ఆలమూరు గ్రామంలో పేదల భవితకు బంగారు బాటను వేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం p4 ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇందులో భాగంగానే శనివారం గ్రామంలోని 50 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసి వాటి మార్గద ర్శకులుగా ఏడు మందిని ఉంచడం జరిగిందని గ్రామసభలో తహసిల్దారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబంలో చేరుటకు అర్హులైన వారు ఉంటే చేర్పించాలని ఆయన సూచించారు. బంగారు కుటుంబాల భవితకు మార్గదర్శకులు తోడుపాటును అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, కార్యదర్శి పాములేటి, ఎంపీటీసీ మీరంబి, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, బ్రహ్మయ్య, వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

ఆర్డీవో చిన్నయ్య, కమిషనర్ రాముడు

పులివెందుల టౌన్ జూలై 19 సూర్య న్యూస్ : ప్లాస్టిక్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాముడులు పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్లో శనివారం మానవహారం నిర్వహించారు. అనంతరం పూలంగళ్ల సర్కిల్ వద్ద నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల ప్రత్యేక అధికారి రాజలక్ష్మి, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ రాముడు లు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని దానిలో భాగంగానే ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేయడం జరిగినదని అన్నారు. ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గుడ్డ సంచులు వాడాలని అలా వాడినప్పుడే ప్లాస్టిక్ రహిత సమాజంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దగలమని తెలిపారు. ప్రజలు హోటల్ కు గాని సరుకులకు గాని వెళ్లేటప్పుడు ఇంటి నుండే బ్యాగులు గాని సంచులు గాని తీసుకెళ్లి సరుకులు తీసుకుని రావాలని అలా చేసినప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని టిఫిన్ కోసం మనం వెళ్ళినప్పుడు వారు వేడివేడి వస్తువులను ప్లాస్టిక్ కవర్లో పెట్టి ఇవ్వడం జరుగుతుందని ఆ ప్లాస్టిక్ కవర్ కమిలిపోయి మనం తీసుకున్న టిఫిన్ లో కొంత భాగం కలిసిపోయి మనం తిన్నప్పుడు విష పదార్థంగా శరీరం లోకి వెళ్లి క్యాన్సర్ కు కారణం అవుతుందని తెలిపారు.

మాకు జీతాలు పెంచండి మహా ప్రభో

వేంపల్లె జూలై 19 సూర్య న్యూస్ : మాకు జీతాలు పెంచండి మహా ప్రభో అంటూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు శనివారం సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కు మొరపెట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని వాపోయారు. ఇంట్లో పిల్లల చదువు, ఇంటి ఖర్చులు, వైద్య ఖర్చులు, రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇవన్నీ కొని కుటుంబాలను పోషించాలంటే కనీసం సరిపడా వేతనం ఇవ్వాలని వారు కోరారు. చాలీ చాలని వేతనాలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కావున వెంటనే కార్మికులందరికి జీతాలు పెంచాలని వారు తెలిపారు. అధికారులతో మాట్లాడి మీ జీతాలు పెంచేందుకు సాయ శక్తులా కృషి చేస్తానని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

స్వచ్ఛతలో ముందున్న రాష్ట్రంగా...

నిలబెట్టడమే లక్ష్యం

జగ్గయ్యపేట జూలై19 సూర్య న్యూస్: స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలబెట్టడమే మన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పురపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర – సురక్షిత ఆంధ్ర" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ మాలిన్యానికి చెక్ పెట్టి,పునర్వినియోగ సంచుల వాడకాన్ని ప్రోత్సహించడమే మన భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి అన్నారు.ప్రతి ఒక్కరిని చైతన్యపరచి ప్లాస్టిక్ రహిత జీవితాన్ని ఆచరణలో పెట్టే వరకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు సమిష్టిగా ముందుకు సాగాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణం నిలిపివేసి పర్యావరణహితం కలిగిన ప్రత్యామ్నాయాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, పొందూరి సుధాకర్ మరియు సచివాలయ,మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన కావలి కోటేష్

రాయదుర్గం జూలై 19 సూర్య న్యూస్: ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎకగ్రీవంగా ఎన్నిక అయిన కావలి కోట్రేష్ ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ మట్లాడుతూ ఒంగోలు జిల్లాలో నిర్వహించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకత్వం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నుండి ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కావలి కోట్రేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి అనంతపురం జిల్లా సిపిఐ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నిరంతరం యువత సమస్య పట్ల విద్యార్థుల సమస్యల పట్ల ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాటాల ద్వారా వారి సమస్యలు తీర్చడంలో భాగస్వామ్యం అవుతూ నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తూన్న నపై నమ్మకం ఉంచి ఎన్నిక చేసినందుకు సమాజంలో విద్యార్థి యువత ప్రజాలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఘనంగా జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి

తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు

జగ్గంపేట జులై 19 సూర్య న్యూస్: జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తుమ్మలపల్లి రమేష్ జన్మదిన పురస్కరించుకుని శనివారం కిర్లంపూడి మండలం రామచంద్ర పురం గ్రామంలోని రమేష్ స్వగృహం నందు ఈ జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తల మధ్య భారీ కేకులను కట్ చేసి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి జనసేన పార్టీ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తుమ్మలపల్లి శేఖర్, రమేష్, చందు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై తుమ్మలపల్లి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అభిమానులు పుస్తకాలు పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొంతమంది పూల బొకేలు గజమాలు, శాలువాలతో తో సత్కరించి, వారి వెంట తీసుకువచ్చిన కేకులను కట్ చేసి రమేష్ జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు. వారి జన్మదినం సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ రామచంద్రపురం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరడం జరిగింది అలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు శుభకార్యాలకు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని అన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరికి రమేష్ స్వగృహం నందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకండి

- పర్యావరణాన్ని పరిరక్షించండి:డాక్టర్ స్రవంతి

సింహాద్రిపురం జూలై 19సూర్య న్యూస్: స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కొవరం గుట్టపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్. స్రవంతి, డిప్యూటీ హెచ్ ఈ. ప్రసన్న లత, ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన భూమి, నీరు, సముద్రము మరియు గాలి కాలుష్యాలకు గురి అవుతున్నాయని నీటిలోని జలచరాలు ప్లాస్టిక్ వ్యర్థాలు కలవడం వాటిని సేవించడం వలన మరణానికి గురి అవుతారు అని ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వలన హానికరమైన వాయువులు విడుదల అవుతున్నాయని, ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారంలో కలిసిపోవడం వలన విషపూరితమైన రసాయనాలు వెలువడి మనుషులకు చేరి అనేక అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి అని మరియు పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటుంది. జీవవైవిధ్యము తగ్గుతుంది. అని ప్లాస్టిక్ ని సృష్టించడం, రీసైక్లింగ్ చేయడము రెండు విషపూరిత వాయువులె అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణమును అంతయు శుభ్రపరచడం జరిగినది, అలాగే వైద్య సిబ్బందితో ప్లాస్టిక్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని, ప్లాస్టిక్ వాడటం మానివేస్తామని, స్వచ్ఛ ఆంధ్ర–ఆరోగ్య ఆంధ్ర దిశగా ముందడుగు వేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎంపీ హెచ్ఇఓ ఖాదర్ భాష, సూపర్వైజర్ ఖలీల్ భాష, స్టాఫ్ నర్స్ చంద్రావతి, బసమ్మ, సచివాలయ వార్డు హెల్త్ సెక్రటరీ, మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొండబాబు

కాకినాడ బ్యూరోజూలై 19సూర్య న్యూస్: అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండ బాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్థానిక 36 వ డివిజన్ నందు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తుందని ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు నల్లూరి శ్రీనివాస్, ఆకెళ్ళ ప్రసాద్, నల్లూరి తులసి, సాల గ్రామ లక్ష్మీ ప్రసన్న, చాట్ల వీరబాబు, చీకట్ల వాసు, సత్యంశెట్టి రాజేష్, ఉప్పులూరి వీరభద్రరావు, పొట్నూరి ధనలక్ష్మి, దారపు శ్రీను, పాపా రెడ్డి, పెమ్మాడి సాయి ప్రసన్న, అట్ల మధుశ్రీ, కర్రీ మహేష్, సరగడ గృహలక్ష్మి, లంక వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ చింతా పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యం

బండారు సత్యానందరావు

కొత్తపేట జూలై 19 సూర్య న్యూస్: ప్లాస్టిక్, పాలిథీన్ కాలుష్యాన్ని నివారించాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలని ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించినప్పుడే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం వాడపాలెం సర్పంచ్ త్సామా ఆదినారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. కొత్తపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ తదితరులతో కలిసి ప్లాస్టిక్ కాలుష్య నివారణకు కట్టుబడి ఉంటామంటూ స్కూల్ విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదామంటూ ర్యాలీ చేశారు. స్కూలు విద్యార్థులతో ప్లాస్టిక్ కాలుష్య నివారణపై అవగాహన కలిగిస్తూ మానవహారం నిర్వహించారు. జనపనార సంచులను పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పల్లెల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపుదల కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలన్నా, పరిశుభ్రత పెరగాలన్నా అధికారులు సిబ్బందితోపాటు ప్రజలు సైతం కలిసి రావాలన్నారు.

లెక్చరర్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి
రెండు షిఫ్టుల్లో రాత పరీక్ష

అభ్యర్థులు 45 నిమిషాల ముందే హాజరుకావాలి : జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు

రాజమహేంద్రవరం (సిటీ)జూలై 19 సూర్య న్యూస్: ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్షకు తూర్పు గోదావరి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు. శనివారం ఉదయం జిల్లాలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ షిఫ్ట్‌లో పరీక్షలు జరగనున్నాయని వివరించారు. మొత్తం 759 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతారని పేర్కొన్నారు.పరీక్షా కేంద్రంగా రాజమహేంద్రవరం లోని %×–ణ్ణ (×–ాచీ ణ×+×ూూ్గాచీజు%), లూథర్ గిరి నిశ్చయించినట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్, సరైన గుర్తింపు పత్రాలతో పాటు కనీసం 45 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రానికి రావాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు విభాగం ఆధ్వర్యంలో ప్రిస్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్ష కేంద్రానికి అనుమతించరాదని స్పష్టం చేశారు. అభ్యర్థుల మొబైల్ ఫోన్లను సేకరించేందుకు కాలేజీ యాజమాన్యం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఏపీ ఈపిడిసిఎల్ నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాల్సిందిగా సూచించారని చెప్పారు. పరీక్షా కేంద్రంలో వైద్య సదుపాయాల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అభ్యర్థుల రవాణా సౌకర్యార్థం తహసిల్దార్, రవాణా శాఖ సమన్వయంతో బస్సులు నడపాలని, ఆర్టీసీ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద రిక్వెస్ట్ స్టాప్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, ఏపీపీఎస్సీ అధికారి ఎం. జగదీష్, మెడికల్ అధికారి టి. శ్రీనివాస్, అర్బన్ తహసిల్దార్ పీహెచ్‌జీ ఆర్. పాపారావు, స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీఎన్ స్వామి, సహాయ చీఫ్ సూపర్వైజర్ ఎస్.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల
ప్రిన్సిపల్‌గా జీవి లలిత కుమారి

జగ్గంపేట జులై 19సూర్య న్యూస్: అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా జీవి లలిత కుమారి శనివారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఈమె రాజమండ్రి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా పనిచేసినట్టు ఆమె తెలిపారు ఇప్పటివరకు ప్రిన్సిపల్ ఇంచార్జిగా రాజకుమారి చొల్లంగి బదిలీ అయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో నా వంతు పాత్ర పోషిస్తానని వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానన్నారు వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు మంచి పోషకాహారం వారి యొక్క ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యావంతులుగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ కు పూల గుచ్చంతో స్వాగతం పలికారు.

హుండీ ఆదాయం రూ. 48.61 లక్షలు

ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి

మహానంది జూలై 19సూర్య న్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.48,61,653 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 50 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించామన్నారు. ఆలయాల ద్వారా రూ.48,04,588 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.32,782 గోసంరక్షణ ద్వారా రూ.24,283వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. అలాగే బంగారం 9 గ్రాముల 90 మిల్లీ గ్రాములు, వెండి 470 గ్రాములు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎండోమెంట్ ఆఫీసర్ మోహన్,ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్,పలు జిల్లాల శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,శ్రీరామ సేవ ట్రస్ట్ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

ఏడు వారాల వెంకన్న ఆలయంలో వేలాది భక్తులు ఏడు ప్రదక్షిణాలు

భక్తుల సౌకర్యాలు పరిశీలించిన ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం జూలై 19 సూర్య న్యూస్:

ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడేడు జన్మల పుణ్యఫలంకోసంసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వేలాది భక్తులు ఏడు ప్రదక్షిణాలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు.గోవింద నామస్మరణతో పరిసరాలు హోరెత్తాయి. 70 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారి దర్శనం మొదలైంది. దేవస్థానం అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, చంటి పిల్లలకు పాలు సరఫరా చేశారు. శనివారం వాడపల్లిలో భక్తుల తాకిడి దృష్ట్యా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలయానికి విచ్చేసి ఏర్పాట్లను పరిశీలించారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులతో ఆయన స్వయంగా మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్ల లోని భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మరిన్ని కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు. మాడవీధుల బయట తాత్కాలిక క్యూలైన్లలో భక్తులకు ఎండ తగలకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం కలిగేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే బండారుతో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో కె ఎస్ ఎస్ వెంకట రామన్, ముదునూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి ఆదాయం వివిధ దర్శనాల ద్వారా 62 లక్షలు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

భక్తుల ఇబ్బందులు:– వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి గోదావరి స్నానానికి వెళ్లే దారిలో భక్తులు భారీగా క్యూలైన్లో స్వామివారి దర్శనానికి ఎండలో నిలబడడంతో కొంతమంది భక్తులు అసహనం వ్యక్తపరిచారు. ఆలయ పరిసరాలు భక్త క్యూలైన్లు పూర్తిగా కిక్కిరిసిపోవడంతో ఆ క్యూ లైన్ ను కాస్త గోదావరి ఏటికొట్టు వరకు భక్తులు నిలబడ్డారు. అయితే ఆలయ పరిసరాలు భక్తులు నీడ కొరకు టెంట్లు షెడ్లు వేసిన ఆలయం నుండి గోదావరి స్నానానికి వెళ్లే పరిసరాలు టెంట్లు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్

ఎస్ఐ తిరుపాల్ నాయక్

వేంపల్లె జూలై 19సూర్య న్యూస్: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చీపురు పట్టి స్టేషన్ మొత్తం పరిశుభ్రం చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం పట్ల మన ఆరోగ్యం కూడ మెరుగవుతుందని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైస్ ద లాడ్ గ్రూప్ లో ఉన్న దైవ సేవకులందరికి
ప్రత్యేకమైన వందనాలు

రాయదుర్గం జూలై 19 సూర్య న్యూస్: నియోజకవర్గం లో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి సభ్యులందరూ కలిసి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు గారిని కలిసి మర్యాదపూర్వకముగా పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సన్మానించడం అయినది చర్చిలకు పొజిషన్ సర్టిఫికేట్ ఇప్పించాలి అని కోరడం జరిగింది క్రైస్తవ అభివృద్ధి అవసర మయ్యే ప్రతిపాదనలు మరియు అనేకమైన విషయాలను చర్చించడం జరిగింది సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమములో రాయదుర్గం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు పాస్టర్ వరప్రసాద్ కమిటి అధ్యక్షులు పాస్టర్ .సురేష్ వెంకటంపల్లి, ఉపాధ్యక్షులు పాస్టర్ మోషే కె%శీ%చానపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ హరికృష్ణ , సెక్రటరీ బ్రదర్ పి సతీష్ దానియేలు, ట్రెజరర్ పాస్టర్ జాన్ పాల్ , జాయింట్ ట్రేజరర్ పాస్టర్ ఎన్.మనోహర్,గుమ్మగట్ట మండలం కన్వినర్ పాస్టర్ సవరప్ప, డి హిరేహాల్ మండల కన్వీనర్ పాస్టర్ ప్రసాద, మీడియా కోఆర్డినేటర్ ఇస్సాక్,చంద్ర , మరియు తదితరులు పాల్గొన్నారు.

మందపల్లి శనీశ్వరునికి... ఘణంగా తైలాభిషేకములు

కొత్తపేట జూలై19 సూర్య న్యూస్ మండలం లోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర(శనీశ్వర) స్వామి వారి దేవస్థానంలో శనివారం తైలాభిషేక మహోత్సవాలు శ్రద్ధాభక్తులతో నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తైలాభిషేక సేవలకు భక్తులు అందించిన విరాళాలు 1,65,150రూపాయలు కాగా, అన్న ప్రసాదానికి విరాళాలుగా 29,830రూపాయలు స్వీకరించ బడినాయి. మొత్తం ఆదాయం 1,94,980 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిసహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.

రెడ్లపై కక్ష సాధింపు సాధిస్తున్న
కూటమి ప్రభుత్వం

ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి

ఆర్ సి డి ఎస్ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి

నాయుడుపేట జులై 19సూర్య న్యూస్: కూటమి ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రారెడ్డి, ఆర్ సి డి ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత 13 నెలలుగా కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, రాష్ట్రంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా ఎంచుకొని కూటమి ప్రభుత్వ,పార్టీల నాయకులు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని అన్నారు రెడ్డి సామాజిక వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా పరుష పదజాలంతో దూషిస్తూ చేస్తున్న వికృత చేష్టలను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఖండిస్తున్నారు. నిత్యం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను ఓటమి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందన్నారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి రోజాను నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ విచక్షణ కోల్పోయి,మహిళ అని చూడకుండా రోజా వ్యాంపుకు తక్కువ, హీరోయిన్ కు ఎక్కువ అని సంబోధిస్తూ ప్రసంగించిన వారి కుశంస్కారాన్ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడంతోపాటు ఇళ్ల పై దాడి చేయిస్తున్నారని తెలిపారు. ఏ ఒక్క రెడ్డి నాయకుడు ఉండ కూడదన్నట్టు కూటమి ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వారాచకాలను ప్రజలు గమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వం నేర్పిస్తున్న సంస్కృతిని రాబోయే ప్రభుత్వాలు అనుసరించి తీరుతాయని తెలిపారు.కూటమి ప్రభుత్వ అరాచకాలను,రెడ్డి సామాజిక వర్గాన్ని అణగ ద్రొక్కే ప్రయత్నాలను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రతి ఒక్క గ్రామానికి తీసుకెళతామని తెలిపారు.పరుష పదజాలంతో రెడ్డి సామాజిక వర్గ మనోభావాలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పి తీరుతారని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోను అమలు చేసి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన ఉండాలన్నారు. రెడ్డి సామాజిక వర్గాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పోరాడుతుందన్నారు.

విద్యా ప్రమాణాల పెంపుదల లక్ష్యంగా పని చేయాలి

గరుగుబిల్లి ఎంఈఓ 1 సామల

పార్వతీపురం మన్యం జూలై 19 సూర్య న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికల విద్యా ప్రమాణాల పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలని గరుగుబిల్లి మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. శనివారం ఆయన గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై ఉపాధ్యాయుల ను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో చేసిన నూతన పాఠశాలల పునః వ్యవస్థీకరణ ఫలితాలు సాధించాలంటేఉపాధ్యాయుల కృషి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.క్లస్టర్ సమావేశాల్లో నూతన విద్య బోధన పద్ధతులను అమలు చేయడం కోసం కార్యక్రమాలను రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కొండలరావు,ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేదాద్రి, కంచెల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన ఎంపీ చిన్ని

జగ్గయ్యపేట జూలై 19 సూర్యన్యూస్ : వేదాద్రి,కంచెల ఎత్తిపోతల పథకాన్ని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని),కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలలో వేదాద్రి ఎత్తిపోతల పథకానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు.ప్రాజెక్టు లోని కోటి రూపాయల మోటారు సామాగ్రి దొంగల పాలు చేసిన వైసీపీ,రైతులకు అన్యాయం చేసిందన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 500 కోట్లు నీటి పారుదలకు ఖర్చు పెడుతున్నారు.ఈ పథకం మళ్ళీ రన్నింగ్ లోకి రావాలంటే 15 కోట్ల రూపాయలు అవసరమని అన్నారు.ఎంపీ నిధుల ద్వారా ప్రస్తుతం 35 లక్షలు విడుదల చేసి మోటార్లు మరమ్మత్తులు చేయిస్తున్నట్లుగా తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నిలిపివేసిన ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ గా పేరు మార్చి ఒక్క ఇటుక కూడా కదపలేదని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మెగా ఇంజనీరింగ్ సంస్థ కి అప్పగించి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఏపీ ప్రభుత్వం దానికి సంబందించిన జీవో విడుదల చేసిందన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి విలేకరి నరేంద్రను పరామర్శించిన...

ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్

విజయవాడ జులై 19 సూర్య న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నరేంద్ర కి ఎడమ మోచేతి ఆర్త్రో స్పెషలిస్టు డాక్టరు ఎమ్ జే నాయుడు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు. అనంతరం భవాని పురం ప్రియదర్శిని కాలనీ లోని తనింట్లో విశ్రాంతి తీసుకుంటున్న విజయవాడ పశ్చిమ ప్రజాశక్తి విలేఖరి నరేంద్రను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరామర్శించారు.ఏ పీ. ఎం.పీ .ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,వార్తా ప్రభ దినపత్రిక ప్రతినిధి యేమినేని వెంకట రమణ, కూటమి నేతలతో కలిసి ప్రియదర్శిని కాలనీలోని నరేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర త్వరితగతిన కోలుకోవాలని ఆయనకు అండగా ఉంటామని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం తరుపున ప్రత్తిపాటి శ్రీధర్ హామీ ఇచ్చారు ఆలాగే నరేంద్ర త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు.



సుపరిపాలనతో తొలి అడుగుతో

గ్రామ సమస్యలు పరిష్కారం

హొళగుంద జూలై 19 సూర్య న్యూస్: సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో ద్వారా గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని గజ్జహల్లి తెదేపా మైనారిటీ నాయకుడు ముల్లా నబి రసూల్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను గ్రామంలో అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే పథకాలను మరియు వాటి ఫలితాల గూర్చి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తోందని, ఇందులో భాగంగానే ఇప్పటిదాకా పెంచిన పింఛన్లను, మరియు తల్లికి వందనం, దీపం పథకం ద్వారా ఉచిత సిలిండర్లు, తదితర ప్రభుత్వ పథకాలను అమలుపరచి గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని అన్నారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు మోసే సమయంలో...గర్భం దాల్చడం

అత్యంత బాధాకరం – డాక్టర్ అరుణ

గుంతకల్లు జూలై 19 సూర్య న్యూస్ : బాలికలకు చిన్నతనంలో వివాహాలు చేయకుండా, వారిని చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, పుస్తకాలు మోసే సమయంలో వారు గర్భం దాల్చడం అత్యంత బాధాకరమని ఆరోగ్య బోధకులు వేణుగోపాల్ తెలిపారు. శనివారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిలక్ నగర్ పరిధిలో జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు డాక్టర్ అరుణ, హరిత పర్యవేక్షణలో బాల్య వివాహాల నిర్మూలన,గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ అరుణ మాట్లాడుతూ నేటి సమాజంలో మూఢనమ్మకాలు, అవగాహన రాహిత్యంతో ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తున్నారని, అలాంటి చర్యలతో వారిలో మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమవుతాయని గుర్తు చేశారు. చిన్న వయసులోనే గర్భం దాల్చి రక్త హీనత లాంటి సమస్యలను ఎదుర్కొంటారని తెలిపారు. ముఖ్యంగా టీనేజ్ గర్భవతి రక్తహీనతకు గురికావడమే కాకుండా అధిక రక్త పీడనం, సంక్లిష్ట కాన్పుకు దారితీస్తుందని, దీంతో మాతా శిశు మరణాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. అదేవిధంగా గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉందని, స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే అపోహ, మూఢనమ్మకం బలంగా నాటుకు పోవడమే కారణమని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి మీరు మీ తల్లిదండ్రులను, మీ కుటుంబాన్ని, సమాజాన్ని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మలత, ఏం ఓ అసిస్టెంట్ రియాజ్, ఆరోగ్య కార్యకర్త వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గొడ్డలితో...

నరికి చంపిన కుమారుడు

అల్లూరి జిల్లా తుర్రవాడలో దారుణం

డబ్బుల కోసం ఘాతుకం.. నిందితుడికి మతిస్థిమితం లేకపోవచ్చని అనుమానం

అల్లూరి సీతారామరాజు జూలై 19సూర్య న్యూస్ : మారేడుమిల్లి మండలంలోని తుర్రవాడ గ్రామంలో శుక్రవారం ఉదయం ఉద్విగ్నత నెలకొల్పిన ఘటన చోటుచేసుకుంది.ఓ కుమారుడు తన తల్లిదండ్రులను గొడ్డలితో విచక్షణరహితంగా నరికి హత్య చేశాడు. ప్రాథమిక సమాచారం మేరకు డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో వారిపై హింసాత్మకంగా దాడికి పాల్పడ్డాడు.ఈ ఘాతుకాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నిందితుడు మానసిక వికలాంగతతో బాధపడుతున్నట్టు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ దృష్ట్యా మానసిక స్థితిగతులపై కూడా పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. గ్రామంలో ఒక్కసారిగా విషాదం అలముకుంది.పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రానున్నాయి.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర..ప్లాస్టిక్ ను నిషేధించండి

తాళ్లపూడి జూలై 19 సూర్య న్యూస్ : మండలం లో అన్నదేవరపేట గ్రామ పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం) కార్యక్రమం శనివారం నిర్వహించారు.పంచాయతీ సెక్రటరీ డీఎస్సీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎస్. వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పాల్గొని గ్రామంలో హై స్కూల్ నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ కూడలి యందు మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ ని నిషేదించండి- భవిష్యత్ తరాలను కాపాడండి ప్లాస్టిక్ నివారించండి- భూమిని రక్షించండి భవిష్యత్ తరాలను కాపాడండి అంటూ స్లొగన్స్ ఇవ్వడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థు, గ్రామస్తులు వ్యాపారస్తుల తోటి, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయటం జరిగినది.గ్రామ పంచాయతీ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో సమాజంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ అసిస్టెంట్ ఇంజనీరు ఎస్. కె. సూర్జహన్, డి ఆర్ డి ఏ ఏపీఎం ఎన్. మంగాయమ్మ, హౌసింగ్ ఇంచార్జ్ ఏ.ఈ ఎస్.కె. దాదా మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కె. రవి ప్రకాష్, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేలు జాగ్రత్తలపై విధ్యార్థులకు అవగాహన

వేంపల్లె జూలై 19 సూర్య న్యూస్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. శనివారం స్థానిక ఉర్దూ పాఠశాలలో విద్యార్థినిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ , సైబర్ నేరాలు, అమ్మాయిల భద్రత లకు సంబంధించి విధ్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి యువత ఎక్కువగా డిజిటల్ ప్రపంచంలో గడుపుతున్నందున సైబర్ నేరగాళ్లు వాళ్లను టార్గెట్ చేస్తూ ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, గేమింగ్ యాప్స్ వంటి వేదికల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని , ఈ నేపథ్యంలో మీరు ఎలాంటి అనుమానాస్పద లింక్స్ ఓపెన్ చేయరాదని , వ్యక్తిగత సమాచారం ఎవరికీ చెప్పకూడదు అని హితవు పలికారు. ఆడపిల్లల భద్రత పై తగు సూచనలు జారీ చేశారు. పిల్లలు ఎలా ప్రవర్తించాలి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ వంటి విషయాలను వివరించారు. స్కూల్ కు వచ్చే సమయంలో, ఇంటికి వెళ్లే సమయంలో జాగ్రతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర...

అందరి ఆశయం కావాలి

: యం.పి.డి.ఓ లీలా మాధురి

చౌడేపల్లి జులై 19 సూర్య న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కేవలం విద్యావ్యవస్థ కాకుండా సమాజంలో అందరి ఆశయం కావాలనీ అప్పుడే అది సాధ్యమని చౌడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని లిలా మాధురి పేర్కొన్నారు.శనివారం దిగువ పల్లి సచివాలయం మరియు కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చేతాచెదారాలను తొలగించారు. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్య వంత మైన సమాజానికి మూల మని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని గ్రామస్తులకం తెలియజేసి వాళ్ళని భాగస్వాములను చేయాలని యం. పి. డి. ఓ పిలుపునిచ్చారు.గ్రామస్తులు ప్లాస్టిక్ వ్యర్థాల కోసం ప్రతిజ్ఞ చేసారు.గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణంధ్ర అంటూ ర్యాలీ చేశారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పశువైద్యాధికారులు పవన్ కుమార్,దినేష్ రెడ్డి,స్థానిక నాయకులు బోయకొండ సుబ్బు, గణేష్, సోము, బాలకృష్ణ, శివ, గ్రామస్తులు, సచివాలయ సిబ్బందిమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం

కట్టుబడి ఉంది

ఏ.ఏం.సి పాలకవర్గంతో సమావేశంలో ఎంపీ చిన్ని శాసనసభ్యులు కృష్ణప్రసాదు

ఎన్టీఆర్ బ్యూరో జులై 19 సూర్య న్యూస్: జిల్లా లోని విజయవాడ రూరల్ పరిధిలో మండలంలోని గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏ.ఏం.సి) చైర్మన్ గా నర్రా వాసు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. దీన్ని పురస్కరించుకుని ఏ.ఎం.సి పాలకవర్గంతో శనివారం జరిగిన సమావేశంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్రా వాసు ని అభినందించి, ఘనంగా సత్కరించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతిజ్ఞ చేశారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి, వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి రైతులకు విశేషంగా సేవలందించాలన్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వాసు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు తక్షణమే స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులకు అన్ని సేవలు సకాలంలో లభించే విధంగా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజనాల బండ సాక్షిగా...

బంగారు సొత్తులు లభ్యం

చౌడేపల్లి జులై 19 సూర్య న్యూస్ : మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు.శనివారం జరిగిన సత్య ప్రమాణాలలో మదనపల్లి మండలం, వలసపల్లి దిగువ కృష్ణాపురం కు చెందిన గంగాదేవి కి చెందిన టీకాబిళ్ళ, అలాగే బోనమందకు చెందిన రామయ్య కుమారుడు ప్రసాద్ కు చెందిన బంగారు కమ్మలు, మాటీలు సత్యప్రమాణం ద్వారా వచ్చాయని, మొత్తం ఇరవై రెండు గ్రాములు ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి తెలియజేశారు.స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

పి4 తో హస్త కళల అభివృద్ధి

ఏజెన్సీలో వెదురుతో తయారు చేసే హస్తకళలకు ప్రోత్సాహం

గిరిజన గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

అల్లూరి సీతారామరాజు జూలై 19 సూర్య న్యూస్ : రాష్ట్రంలో హస్తకళలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. గురువారం ఆయన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ రాజశేఖర్ రెడ్డితో కలిసి అరకు పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గం సువర్లపాడు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నివశిస్తున్న దాదాపు 40 కుటుంబాలు తయారు చేసిన వెదురు ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న గిరిజనులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురుతో తయారు చేసిన వస్తువులకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎంతో ఇష్టమైన ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించి, గిరిజనులు తయారు చేసిన హస్తకళలను పరిశీలించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదలను ధనవంతులను చేసేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన పి4 విధానం తరహాలోనే ఓ సరికొత్త విధానాన్ని హస్తకళల అభివృద్ధిలోనూ ప్రవేశపెట్టబోతున్నామన్నారు. ప్రొటెక్షన్, ప్రొడక్షన్, ప్రమోషన్, ప్రాఫిట్ అనే ఈ నాలుగు విధానాలను అమల్లోకి తీసుకురానున్నామన్నారు. హస్తకళలు అంతరించకుండా కాపాడుకోవడం ప్రొటెక్షన్ , హస్త కళాకారులకు ముడిసరుకును అందించి ఉత్పత్తులను పెంచడం ప్రొడక్షన్, రాష్ట్ర హస్తకళాఖండాలను ఖండాంతరాలు దాటేలా, వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా ప్రచారం చేయడం ప్రమోషన్, తయారు చేసిన ఉత్పత్తులకు ఆదాయం వచ్చేలా చేయడం ప్రాఫిట్ అనే నాలుగు విధానాలను అవలంభించ బోతున్నామన్నారు. మరీ ముఖ్యంగా ఆ విధానాన్ని సువర్లపాడులో ఉన్న వెదురు ఉత్పత్తులకు కూడా విస్తరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హస్తకళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఎక్కడికెళ్లినా జ్ఞాపికలుగా హస్తకళా ఖండాలనే ఆయన అందజేస్తూ కళకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తకళల ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకొని హస్త కళాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా లోకల్ టూ గ్లోబల్, మేక్ ఇన్ ఇండియా అంటూ ఎన్నో ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతకు ముందు ఆయన గ్రామంలో వెదురుతో తయారు చేసిన సోఫాలు, పూజా సామాగ్రి, కాఫీ కప్పులు, వాటర్ బాటిళ్లు, అలంకరణ వస్తువులను పరిశీలించి కళాకారులను అభినందించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

ఆలస్యంగా ఆరంభమైన సాదాసీదా
సర్వసభ్య సమావేశం

హెూళగుంద జూలై 19 సూర్య న్యూస్: మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఆలస్యంగా ఆరంభమైనది. స్థానిక ఎంపీడీవో విజయ లలిత ఆధ్వర్యంలో ఎంపీపీ తంబాకు నూర్జహాన్ బి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి జడ్పిటిసి కురువ బుజ్జమ్మ, డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తిలు హాజరయ్యారు .ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అధికారులు అభివద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు తప్పు బట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు కెంచప్ప,మల్లికార్జున,శివన్న,మల్లయ్య, ఎంఈఓ కబీర్ సాబ్,రెవిన్యూ ఆర్.ఐ మహేష్, పిఆర్ఏ.ఈ.యమునప్ప, ఆర్డబ్ల్యుస్ ఏఈ రామ్నీలా, ఏవో ఆనంద్ లోకథళ్, హౌసింగ్ ఏఈ రవి వర్మ, విద్యుత్ ఏఈ ఓబులమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శిబారాణి, ఏపీఓ తిమ్మారెడ్డి, ఏపీఎం హనుమంతు, సోషల్ వెల్ఫేర్ వార్డెన్ శివుడు, వైద్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి పాఠశాలలో ఘనంగా
బోనాల వేడుకలు

మిర్యాలగూడ జూలై19సూర్య న్యూస్: పట్టణంలోని సీతారాంపురం లో గల వాగ్దేవి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సోమ గాని శ్రీను భవ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ బోనాలు అని బోనాల పండుగను నిర్వహించడం ద్వారాప్రజలు తమ కుటుంబాలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, మరియు శ్రేయస్సు కలగాలని కోరుకుంటారనీ,పిల్లకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు,తల్లిదండ్రులకు బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు డాన్స్ మాస్టర్ వెంకట్ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు చిన్నారులు పోతరాజుల వేషాధారణతో అంగరంగ వైభవంగా కోలాహాలతో పాటశాల ఆవరణం కేరింతలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎడవల్లి నాగరాజు, చీదెళ్ల మాణిక్యం టీచర్లు సుష్మ, కిషోర్, వాణి పద్మ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి బోల్తా పడిన బోలెరో వాహనం

చౌడేపల్లి జులై 19 సూర్య న్యూస్ : అతివేగం తో ఓవర్ లోడ్ వలన బోలెరో బోల్తా ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం చౌడేపల్లి వైపు నుండి పలమనేరు వైపు వెళ్తున్న బోలెరో ఏపి 39 యూ.యల్ 0207 నెంబర్ ఖల బోలెరో వాహనం అతి వేగంగా వచ్చి చిట్రెడ్డిపల్లి నాగలరాళ్ళు డౌన్లో బోల్తా పడింది. స్థానికులు హుటాహుటిన అక్కడికి వెళ్ళి చూడగా డ్రైవర్ కు ఎటువంటి గాయాలు లేవు. ఈ వాహనం లో గల టమాటా కాయలు చౌడేపల్లి మండలం, పరికిదొన గ్రామపంచాయతీ, ఏపూరివాని పెంటకు చెందిన మదుసూధన్ రెడ్డి కి చెందినవని, అతను టమాట పంటను కర్ణాటక రాష్ట్రం కోలార్ కు చెందిన వ్యాపారస్తుడికి అమ్మినట్లు తెలిపారు. వాహనం పెద్దపంజాణి మండలం ముత్తుకూరు కు చెందినదని, అతివేగం, మరియు ఓవర్ లోడ్ వలన వాహనం అదుపు తప్పిందని డ్రైవర్ తెలిపాడు.

ఘనంగా మదీనా వాచ్...
60వ వార్షికోత్సవం

లయన్ షేక్ ఇంతియాజ్ చేతుల మీదుగా దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ

నెల్లూరు జులై 19 సూర్య న్యూస్ : సామాజిక సేవలో ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న మదీనా వాచ్, తన 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నేడు (జూలై 19, 2025) నెల్లూరులో అద్భుతమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. నగరంలోని గాంధీ బొమ్మ దగ్గర, పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ మరియు మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ గారు స్వయంగా దివ్యాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు.(కృతిమ అవయవాల పునరావాస కేంద్రం) మరియు (ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సహకారంతో జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో 50 బ్యాటరీ ట్రై సైకిళ్లు, 30 వీల్‌చైర్లు, 25 ఇయర్ మెషీన్‌లు, 20 టాయిలెట్ సీట్లు, మరియు 20 నెక్ బ్యాండ్‌లు పంపిణీ చేయబడ్డాయి. అవసరమున్నవారికి ఉపకారం చేకూర్చే దిశగా మదీనా వాచ్ వేసిన మరో గొప్ప అడుగుగా ఈ కార్యక్రమం నిలిచింది.ఈ సేవా కార్యక్రమంలో డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ గారితో పాటు, వారి కుమారులు షైక్ షోయబ్ (పెద్ద కుమారుడు), షైక్ ఉస్మాన్ సమీ (చిన్న కుమారుడు) మరియు పలువురు ప్రముఖులు, మదీనా వాచ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



గోదావరిలో మునిగి యువకుడు గల్లంతు

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనానికి వచ్చి గోదావరి స్నానం చేస్తూ ప్రమాదం

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన పామర్తి సాయి దినేష్

ఆత్రేయపురం జులై 19 సూర్య న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి లో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన, పామర్తి సాయి దినేష్ 22 సంవత్సరాలు యువకుడు ఐదుగురు స్నేహితులతో వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనానికి వచ్చి గోదావరి స్నానానికి దిగి గల్లంతయ్యాడు. దీంతో స్నేహితులు ఆందోళనకు గురై ఆలయ అధికారికి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు స్నేహితులు చెప్పిన వివరాలు ప్రకారం. శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఆంగోతు జితేంద్ర, వంగాల వెంకటేశ్వర రెడ్డి, జక్కుల అన్వేష్, నరసింహారావు పామర్తు సాయి దినేష్, ఆరుగురు కలిసి వాడపల్లి ఆలయానికి చేరుకుని వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ముందుగా గోదావరి స్నానం చేసి స్వామివారి దర్శనానికి వెళ్దామని అనుకున్నామని తెలిపారు. అయితే రాత్రి సమయం కావడంతో గోదావరి ఉధృతి గ్రహించలేదని అక్కడే కొంతమంది ఒడ్డున స్నానం చేస్తున్నారని, గ్రహించి వారి పక్కన స్నానం చేస్తుండగా, స్నానం చేస్తున్న చోట బురదగా ఉండటంతో పక్కనే ఉన్న నాటు పడవ పైకి ఎక్కి పడవ అవతల వైపు దిగి స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు పామర్తి దినేష్ లోతు ప్రాంతానికి వెళ్లిపోవడంతో కాపాడడానికి ఎంత ప్రయత్నం చేసిన చూస్తుండగానే మునిగిపోయాడని వారి స్నేహితులు కన్నీరు మున్నురయ్యారు. విషయం తెలుసుకున్న ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్, రావులపాలెం సీఐ విద్యాసాగర్, ఎస్సై రాము, రెవెన్యూ పోలీసులు అధికారులు అప్రమత్తం చేశారు. సంఘటన జరిగిన స్థలానికి ఎన్టీఆర్ ఎఫ్ బృందాలును పిలిపించారు. గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. దినేష్ తల్లిదండ్రులు వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తారని, తల్లితండ్రులు గౌడ కులానికి చెందిన పామర్తి అశోక్ కుమార్, లక్ష్మి వీరికి ఇద్దరు సంతానం వీరిద్దరిలో ఇతనే పెద్ద కుమారుడని మరొక కుమార్తెకి వివాహమైందని, ఇప్పుడు ఒక్కగాని ఒక కుమారుడు చనిపోవడంతో వారి పరిస్థితి ఏమిటని బంధువులు కన్నీరు పెట్టుకున్నారు.



స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

కాకినాడ బ్యూరో జూలై 19 సూర్య న్యూస్: జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ బీచ్ తీరంను పరిశుభ్రపరిచే కార్యక్ర మం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ ఉన్నత అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కాకినాడ బీచ్ తీరాన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరి వేయడం జరిగింది. పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంపై కాకినాడ జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని వాటికీ బదులుగా లోహపు, గాజు బాటిల్స్, కాగితపు ప్యాకింగ్, గుడ్డ సంచులు వంటి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వినియోగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల పరిధిలోని అన్ని సర్కిళ్లు, పోలీస్ స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది తమ కార్యాలయ పరిసరాలలో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని సృష్టించే పనిలో నిమగ్నమయ్యారు. కార్యాలయాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తుల ఉపయోగాన్ని తగ్గిస్తూ పర్యావరణాన్ని రక్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పీ ఎ ఆర్ శ్రీనివాస రావు, ఎస్ డి పి ఒ కాకినాడ పాటిల్ దేవరాజ్ మనీష్, డి.ఎస్.పి ఏ ఆర్ శ్రీహరి బాబు, కాకినాడ రూరల్ ఇన్ స్పెక్టర్ డి ఎస్ చైతన్య కృష్ణ, రిజర్వు ఇన్స్పెక్టర్ నరసింహ మూర్తి, తిమ్మాపురం ఎస్సై గణేష్ మరియు క్యూఆర్టి , ఎస్పీఎఫ్ టీమ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందులలో ఎన్ఎసిలో ఉచిత ఐటీ శిక్షణ

పులివెందుల జూలై 19సూర్య న్యూస్: రింగ్‌రోడ్ సమీపాన ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ ఎ సి)లో, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ అందించనున్నట్టు అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్, మరియు ఐటీ హెల్ప్ డెస్క్ అసిస్టెంట్, కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కోర్సులు యువతకు టెక్నాలజీ పరంగా నైపుణ్యాన్ని అందించడంతో పాటు, భవిష్యత్తులో ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తాయన్నారు.శిక్షణ తరగతులు జూలై 28 నుండి ప్రారంభం కానున్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలకోసం ప్లేస్‌మెంట్ సహాయం కూడా కల్పించబడుతుందని తెలిపారు.

పి.ఎ.సి.ఎస్. ప్రమాణ స్వీకారోత్సవంలో...
ప్రజా ప్రతినిధులు, ఎన్.డి.ఎ. కూటమి నాయకులు

గన్నవరం జులై 19 సూర్య న్యూస్ : మండలంలోని రంగన్నగూడెం గ్రామంలోని శ్రీ నేతాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్.) నూతన చైర్మన్ గా కనకవల్లి శేషగిరిరావు, డైరెక్టర్లుగా సముద్రాల వరప్రసాద్, గండి శ్రీనివాసరావులు సహకార భవనంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకుల సమక్షంలో వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం కమ్యూనిటీ హాలులో నూతన పాలకవర్గ సభ్యులకు పండగ వాతావరణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు నాగార్జుసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ తదితరులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలోను, ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలోను రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయటం జరిగిందని రంగన్నగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎంతోమంది దాతలు, పనిచేసిన అధ్యక్షుల సమర్ధతతో అభివృద్ధిలో అగ్రభాగాన వుందని దీన్ని టర్నోవర్ పెంచి బాపులపాడు మండలంలోనే ప్రథమ స్థానానికి తీసుకువెళ్ళాలని నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ సభలో ఛైర్మన్, నూతన డైరెక్టర్లను ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, మండల టి.డి.పి. ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శి మొవ్వా వేణుగోపాల్, మండల జనసేన అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, రంగన్నగూడెం కోడూరుపాడు గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పలగాని వీరాంజనేయులు, కొండపల్లి వెంకటేశ్వరరావు, పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, రైతు ప్రముఖులు ఆర్నేపల్లి సూరిబాబు, కసుకుర్తి వెంకట శాస్త్రులు, బత్తిన గంగాధరరావు, కనకవల్లి యాకోబు, మందపాటి రాంబాబు, కె డి సి సి హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ యు అవినాష్, మేనేజర్ పి.సుధారాణి, రంగన్నగూడెం పి.ఏ.సి.ఎస్. కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి, బ్యాంకు పరిధిలోని రంగన్నగూడెం, సింగన్న గూడెం, ఉమామహేశ్వరపురం, కోడూరుపాడు, శోభనాద్రిపురం గ్రామాల నుంచి రైతులు, ఖాతా దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి పాలన

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

రావులపాలెం జూలై 19 సూర్య న్యూస్: రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శనివారం రావులపాలెం మండలం కేతరాజుపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని స్కూలు పిల్లలతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ విధ్వంసం, అరాచక పాలన వల్ల అధోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి పాలన చక్కదిద్ది, ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశామన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు కసరత్తు పూర్తయిందని, పీఎం కిసాన్ పథకం తో పాటు నగదు జమవుతుందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు జరుగుతుందన్నారు. ఈ విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం శతధా కృషి చేస్తుందన్నారు. పల్లెల్లో ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలతో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతున్న సందర్భంలో నంబుల సత్యదుర్గాలక్ష్మి అనే గృహిణి తనకు నలుగురు పిల్లలు ఉన్నారని వారందరికీ తల్లికి వందనం నగదు జమైందని తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేయడం విశేషం. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు అనడానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల అధ్యక్షుడు కుప్పిశెట్టి ప్రసాద్, శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేత శీను, గుబ్బల మూర్తి, సాగర్, గుబ్బల రమణ, తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్లస్టర్ సమావేశాలు...

పాత పద్ధతిలోనే నిర్వహించాలి

దేవనకొండ జులై 19సూర్య న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులకు నిర్వహించే క్లస్టర్ సమావేశాలను పాత పద్ధతిలోని నిర్వహించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గాదె రోషన్న, జయ రాము నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ నిర్మల దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన మాదిరిగానే ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశాలను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం ఒకే రోజున నిర్వహిస్తున్న క్లస్టర్ సమావేశాలు ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు హాజరై ఒక పూట పాఠశాలలో విధులు నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టి తిరిగి మధ్యాహ్నం 20 కిలోమీటర్లు దూరం నుండి క్లస్టర్ సమావేశాలకు హాజరవ్వడం ఉపాధ్యాయులకు చాలా ఇబ్బంది కరంగా ఉందని అన్నారు. ప్రయాణ సౌకర్యాలు లేక మహిళ ఉపాధ్యాయులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.

తెదేపాతోనే రాష్ట్ర సంక్షేమం సాధ్యం

- ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్

హొలగుంద జూలై 19 సూర్య న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం సుభిక్షంగా సంక్షేమంగా సాగుతోందని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, యువ నేత గిరి మల్లేష్ గౌడ్, ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మాజీ సర్పంచ్ రాజా పంపనగౌడ్, పారిశ్రామికవేత్త రాజా గౌడ్ అన్నారు. ముందుగా ఆయనకు స్థానిక బస్టాండ్ లో తెదేపా నాయకులు శాలువా పూలమాలలతో బాణా సంచాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీ, బుడగ జంగాల కాలనీలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని ప్రభుత్వం పేదలకు అందించే పథకాలు సంక్షేమం వైపు తీసుకొని వెళతాయని అన్నారు. అలాగే స్థానిక ఎల్ఎల్సి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి కోసం అమరావతి రాజధాని ఏర్పాటు కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని, పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతోందన్నారు. ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచి ఒకటవ తారీఖునే అందరికీ వచ్చి పెట్టి ప్రజల మన్ననలు పొందారన్నారు. అలాగే ఉచిత సిలిండర్లు, రానున్న కొద్దిరోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అందించి మరింత మెరుగైన సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. త్వరలో దాణాపురం హొళగుంద రోడ్డు పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. అలాగే ప్రజలు కూటమి హయాంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలను అందించే విధంగా పాలనను సాగిస్తామన్నారు. ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి రంగాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మురళీధర్ ఆచారి, ఊలూరు కాడప్ప, రాజాసిద్ధార్థ గౌడ్, బాబి, అబ్దుల్ సుభాన్, అత్తార్రహమాన్ ,క్లస్టర్ బూతు ఇన్చార్జీలు, వంద వాకిలి శేషప్ప, మిక్కిలినేని శ్రీనివాసులు, అలేఖ్య విజయ్, కొడాలి వేణుబాబు, మోయిన్, ఎల్ఐసి లక్ష్మన్న, బేల్దారు హుస్సేన్ పీరా, రాజన్న, బుడగ జంగాల లక్ష్మన్న, రామాంజి, ఐ టీడీపీ నాయకులు, బి వి జి అభిమానులు, వివిధ గ్రామాల తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులను సత్కరించిన

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

నెల్లూరు జులై 19 సూర్య న్యూస్: స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం ఎంతో సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం జరిపే స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పంచాయతీలు, మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే 25 మంది పారిశుధ్య కార్మికులతో కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై, వారి సాధకభాదలు తెలుసుకుని వారిని సగౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా నిద్ర లేవకముందే పారిశుధ్య కార్మికుని భాధ్యతలు మొదలవు తాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మొదటి వ్యక్తి పారిశుధ్య కార్మికుడేనని అన్నారు. గత ఆరు నెలలుగా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన భూమిక పారిశుధ్య కార్మికులదేనన్నారు. అనేక వ్యాధులకు మూల కారణమైన సైడు కాలువల చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. అందుకనే వారితో సమావేశమై, వారిని సన్మానించడం సముచితమని భావించి కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. జిల్లాలో స్వచ్ఛతా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలసి కృషి చేద్దామన్నారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించేవిధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు విరివిగా బ్యాంకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రజల త్రాగు నీటి, పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు గ్రామ స్థాయిలో త్రాగు నీటి మరియు పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు గాను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0017 ఏర్పాటు చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలకు వారి వారి గ్రామాలలో ఏమైనా త్రాగునీటి మరియు పారిశుధ్య సమస్యలు ఉన్న ఈ నెంబర్ కు ఫోన్ చేసి వారి సమస్యలు తెలియజేసిన, సంబందిత అధికారులు తక్షణమే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి అవసరమైన రక్షణ పరికరాల కిట్టును అందజేశారు. అదేవిధంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తమ వంతు సేవలందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోను చిట్టిబాబు, గులాం షఫీ అహ్మద్, గడ్డం శశి తదితరులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డి పి ఒ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిథున్ రెడ్డిని అరెస్టు చేస్తున్న కూటమి ప్రభుత్వం

అక్రమ అరెస్టులతో కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతోంది...పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు

చౌడేపల్లి జులై 19 సూర్య న్యూస్ : లిక్కర్ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేస్తే ఆనందం పడతారో ఏమో కానీ...ఇది నిలబడే కేసు కాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు కూటమి సర్కార్ పై మండిపడ్డ రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారు కూటమి కుట్రలో భాగంగానే మిథున్ రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులు పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా నీరుగాడ్చాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం ఇలాంటి తప్పుడు కేసులతో ఏ ఒక్కటి కి నాయకుడు భయపడే ప్రసక్తే ఉండదు ఇది కేవలం చంద్రబాబు నాయుడు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం భాగంగా వైఎస్సార్ సీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారు. నిజానికి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు కూటమి వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో,తప్పుడు కేసులు పెట్టడం మొదలుపెట్టారు కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం పైన దృష్టి పెట్టకుండా కేవలం తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులను భయ బ్రాంతులకు గురిచేసి వైఎస్ఆర్సిపి పార్టీని నీరు కార్చి పబ్బం గడుపుకోవాలి చూస్తున్నది కూటమి ప్రభుత్వం నాయకుల పై తప్పుడు కేసులు బరాయిస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదురుకోలేక. చంద్రబాబునాయుడు తప్పుడు కేసులు పెట్టడం ఇదే కాకుండా జగన్మోహన్ రెడ్డి ని జనాలలో తెలియనివ్వకుండా చేయాలని కుట్రపూరిత ఆలోచనలు ఎన్నో చేస్తున్నారు వీనిటికీ జనాలు తప్పకుండా బుద్ధి చెబుతారు. ఇప్పటికే ప్రభుత్వం నాయకులు ప్రజలు తినడానికి సిగ్గు కూటమిపడుతున్నారు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని తప్పుడు కేసులు పెట్టడం మానేసి. ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేయాలని హెచ్చరిస్తున్నాం లేదంటే భవిష్యత్తులో ఇంతకు రెట్టింపుగా కూటమి ప్రభుత్వ మీరు చేస్తున్న తప్పులకు భవిష్యత్తులో అనుభవించక తప్పదు. జగన్మోహన్ రెడ్డి ఒకటే చెబుతున్నారు ఎవరైతే తప్పుడు కేసులు పెడుతున్నారో వారందరి పైన భవిష్యత్తులో చట్టపరంగా ఎదుర్కొని తప్పుడు కేసులు పెట్టిన వారికి శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తున్నారు. అయినా కూడా లెక్కచేయకుండా తప్పుడు కేసులతోనే కాలయాపన చేస్తున్నారు. కూటమి నాయకులు అని అన్నారు రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నాగేంద్ర సోషల్ మీడియా చిత్తూరు వింగ్ వెంకట్ రెడ్డి, చంగల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వినోద్ కుమార్, గణేష్, మోహన్ యాదవ్ పుంగనూరు వాలంటరీ వింగ్, చరణ్ తేజ్,మల్లికార్జున, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

దేవనకొండ జులై 19 సూర్య న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని అధికారులు శనివారం రోజు మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు,వైద్య ఆరోగ్య శాఖ పారిశుధ్య కార్మికులు, జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ జరిపారు. అనంతరం ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్‌గా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రఫీ, బిజెపి సీనియర్ నేత వీరయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బెల్దోన టిడిపిలో వర్గ విభేదాలు లేవు

ఐకమత్యంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ మీనాక్షి నాయుడు

కర్నూలు జులై 19 సూర్య న్యూస్ : బెల్దోన టిడిపిలో వర్గ విభేదాలు లేవు అందరూ కలిసి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు, కర్నూలు పరిశీలకులు ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ కరివేముల సావిత్రి, కోనంకి వెంకటేశులు, మాజీ మండల కన్వీనర్, మాజీ సర్పంచ్ భీమ లింగప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు, కర్నూల్ పరిశీలకులు, ఏరూరు మీనాక్షి నాయుడు హాజరై ప్రతి ఇంటింటికి తిరిగి అర్హులైన వారికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఆగస్టు నెలలో ప్రవేశపెట్టే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటి వాటిని ప్రతి ఇంటింటికి తిరిగి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాస్ యాదవ్, ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ పార్లమెంటు సభ్యులు బస్తిపాడు నాగరాజు, ఆలూరు పరిశీలకులు, రాష్ట్ర ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ఆదేశాల మేరకు చిప్పగిరి మండలంలో సుపరిపాలన తొలి అడుగు ప్రతి గ్రామంలో అందరి టిడిపి నాయకులతో కలిసి కార్యకర్తలతో కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిడిపి పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కొండా పురుషోత్తం, సుశీలమ్మ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, కోనంకి సతీష్, నీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, మిరపకాయల చంద్ర, బెల్దన్న గోవిందు, జనార్ధన్ స్వామి, బోగేష్ స్వామి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి మండలం పుర్రేయవలస గ్రామంలో

సుపరిపాలనలో తొలి అడుగు

చీపురుపల్లి జూలై 19 సూర్య న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశాలు మేరకు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మండలం పుర్రేయవలస గ్రామ సర్పంచ్ సారిక మోహన్ రావు సమక్షంలో సుపారిపాలనలో తొలి అడుగు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని,కూటమి ప్రభుత్వం అమలు చేసే పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర్రేయ వలస వైస్ ప్రసిడెంట్ కంది అప్పలనాయుడు వార్డుమెంబెర్స్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

నాయుడుపేటలో ఆదివారం విద్యుత్ అంతరాయం

నాయుడుపేట జులై19 సూర్య న్యూస్: నాయుడుపేట పట్టణంలో ఆదివారం తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తులు చేయడం కోసం ఉదయం9:00 గంటల నుంచి 1:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈఈ ఎన్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నాయుడుపేట పట్టణం లోని తుమ్మూరు సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి ఎల్ఐసి, ఓల్డ్ మార్కెట్ ఫీడర్ లలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. నాయుడు పేట పట్టణం,పాత ఎమ్మార్వో ఆఫీస్ ,భరత్ నగర్ ,ఎన్ఎస్ఆర్ కాలనీ,మంగపతి నాయుడు నగర్, కుమ్మరి వీధి, బేరిపేట,ఆర్మగనగర్,రజకుల కాలనీ,మార్కెట్ వీధి,శివాలయం వీధి,గవర్నమెంట్ హాస్పిటల్,దర్గా రోడ్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్,అగ్రహార పేట,బజార్ వీధి,గిండి వారి తోట , గరిడి వీధి,గిండివారి తోట,ఆర్టీసీ బస్టాండ్,గవర్నమెంట్ హాస్పిటల్ వీధి లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు పట్టణ ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఎన్నికలు ఎప్పుడు పెట్టిన వైసిపి విజయం ఖాయం

రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుంది...చంద్రబాబు మాటలు వట్టి బూటకమే..సూపర్ సిక్స్ ఏమయ్యాయి

గ్యారెంటీ బాండ్లు చూపించి మోసాలు వివరించండి..కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసింది శూన్యం

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టు కుంటాం..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

క్రిష్ణగిరి జులై 19సూర్య న్యూస్ : రాష్ట్రంలో రెడ్ బుక్కురాజ్యాంగం నడుస్తుందని చంద్రబాబు నాయుడు మాటలు ఒట్టి బూటకమేనని ప్రజలు చంద్రబాబు చెప్పిన మాటలు విని ప్రజలు మోసపోతున్నారని వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ అన్నారు. క్రిష్ణగిరి మండలంలోని అమకతాడు గ్రామంలోనీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం క్రిష్ణగిరి మండల ఎంపీపి కంగాటి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ఆర్ బి వెంకట రాముడు,గ్రామ సర్పంచ్ సర్వేశ్వరి,బాలు అధ్యక్షతన బాబు సూరిటి మోసం గ్యారెంటీ విస్తృత స్థాయి సమావేశం వారి ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హాజరయ్యారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కు వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసింది శూన్యమన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినప్రతిపథకాన్నీ కాపీ కొట్టి ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. కులాలు మతాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో టిడిపి వాళ్లకే లాభాలు చేరుకునే విధంగా పథకాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏమి హామీ ఇచ్చారు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి కార్యకర్త బాబు చేసిన మోసం గురించి వివరించాలన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందన్నారు. లోకేష్ చేస్తున్న ఆగడాలకు హద్దే లేకుండా పోతోంది. కానీ వైయస్సార్సీపీ మాదిరిగా ప్రశ్నించే పార్టీ ఉన్నంతకాలం వారి ఆగడాలు ఎంతోకాలం సాగవన్నారు. ఆరోజు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని జూన్ 2024 నుంచే త్రికరణ శుద్ధితో అమలు చేస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంత కాలు చేసి ఇచ్చిన గ్యారెంటీ బాండ్లను వారికి చూపించాలి. ఎన్నికలకు ముందు బాండ్ల రూపంలో లెక్కలేసి ఇచ్చిన హామీలను వారికి గుర్తు చేయాలి. చంద్రబాబు అబద్ధపు హామీల వల్ల గతేడాది జరిగిన నష్టం లెక్కలతో సహా వారికి గుర్తుచేసి వారిని చైతన్యం చేయాలి. ఈరోజు , గ్రామ స్థాయిల్లోకి తీసుకెళదాం. మోసాల కారణంగా ప్రతి ఇంటికీ జరిగిన నష్టాన్ని వివరిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ తాపల కొత్తూరు వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణాపురం సుభాష్,ఆగవేలి చిన్న మద్ది,తెలుగు వెంకటేష్,కర్లకుంట నాగేశ్వర్ రెడ్డి,మధు, మాదాపురం వెంకటేష్,అమకతాడు వైసిపి నాయకులు కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి, మధుసూదన్, శేఖర్, మధుస్వామి, రామనాయుడు ,వివిధ గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.